విశాలాంధ్ర
కృష్ణా జిల్లా

వంట గ్యాస్ సిలిండర్లను కాటా పెట్టి ఇవ్వాలి : కలెక్టర్ బాలాజీ

విశాలాంధ్ర మచిలీపట్నం టౌన్ : కృష్ణాజిల్లా బి.సి సంక్షేమ సంఘం అధ్యక్షులు శేకుబోయిన సుబ్రహ్మణ్యం సోమవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ గతంలో వంట గ్యాస్ సిలిండర్ ను ఇంటి వద్ద డెలివరీ ఇచ్చే సమయంలో కాటా పెట్టి ఇచ్చేవారని తెలియజేశారు. కానీ ప్రస్తుతం ఈ పద్ధతి అమల్లో లేకపోవడం వల్ల వినియోగదారులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన విమర్శించారు. కాబట్టి గతంలో మాదిరిగా వంట గ్యాస్ సిలిండర్‌ను కాటా పెట్టి వినియోగదారునికి డెలివరీ ఇవ్వాలని ఆయన కలెక్టర్ బాలాజీకి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో జన్ను గోవిందు,నిక్కు రాధాకృష్ణ, అన్సారి, బెల్లంకొండ రవి, బోయిన రమేష్, ఎం.పవన్ తదితర బి.సి నాయకులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన గురుమూర్తి

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : గౌడ వెల్ఫేర్ డెవలప్మెంట్ చైర్మన్ ,కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ ప్రెసిడెంట్ వీరంకి గురుమూర్తి, కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ను సోమవారం కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూల మొక్కను , వెంకటేశ్వర స్వామి దేవుడి చిత్రపటాన్ని కలెక్టర్ కు అందజేశారు.

కలెక్టర్ డైరీ ఆవిష్కరణ

విశాలాంధ్ర, కూచిపూడి : ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ & మీడియా ఓనర్స్ అసోసియేషన్ డైరీ ఆవిష్కరణ సోమవారం కలెక్టరు కార్యాలయంలో కలెక్టర్ డీకే బాలాజీ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యూనియన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ కొప్పుల రాజేంద్ర(కూచిపూడి), జిల్లా అధ్యక్షులు కుంపటి బాబురావు, కలెక్టరేట్ పాత్రికేయులు కె శ్రీను, సద్గుణరావు తదితరులు పాల్గొన్నారు.

సామూహిక ఉపనయనాలు

విశాలాంధ్ర, కూచిపూడి : కృష్ణాజిల్లాలోని ఆధ్యాత్మిక కేంద్రమైన మొవ్వ మండలం పెదముత్తేవి శ్రీకృష్ణాశ్రమంలో సోమవారం సామూహిక ఉపనయనాలు కన్నుల పండుగగా జరిగాయి. శ్రీశ్రీశ్రీ సీతారామయతేంద్రులకు శ్రీకృష్ణ సాక్షాత్కారం జరిగిన పర్వదినం సందర్భంగా ముముక్షు జన మహా పీఠాధిపతి ముత్తేవిగౌరకృష్ణ గురుదేవుల సమక్షంలో పలువురికి సామూహిక ఉపనయనాలు వేదమంత్రాల నడుమ మంగళ వాయిద్యాల హోరులో జరిగాయి. దీనితో సామూహిక ఉపనయనాలకు తరలివచ్చిన కుటుంబ సభ్యులతో పరిసర గ్రామ ప్రజలతో ఆశ్రమ వాసులతో శ్రీకృష్ణాశ్రమం సందడిగా మారి పండగ వాతావరణం కాన వచ్చింది. ఇదే సందర్భంగా భక్తులు యతీంద్రాష్టకం108 సార్లు పారాయణం చేశారు. ఈ కార్యక్రమంలోగురువుగారితో పాటుతుర్లపాటిరాధాకృష్ణ, తుర్లపాటి ఆనంద్, ఆత్మకూరు లక్ష్మణ దాస్, సీతారాం తదితరులు పాల్గొన్నారు.

కూచిపూడిలో నేడు 51వ నాట్య పతాకోత్సవం

విశాలాంధ్ర, కూచిపూడి : కూచిపూడి హెరిటేజ్ ఆర్ట్స్ సొసైటీ ఆధ్వర్యంలో నాట్య క్షేత్రమైన కూచిపూడి శ్రీ సిద్ధ యోగి కళావేదికపై 51 వ నాట్యపతాకోత్సవం వేడుకలను మంగళవారం నిర్వహించనున్నారు. ఈ విషయాన్ని కూచిపూడి హెరిటేజ్ ఆర్ట్ సొసైటీ గౌరవాధ్యక్షులు కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డు గ్రహీత కళా రత్న పసుమర్తి రామలింగ శాస్త్రి(హైదరాబాద్), గౌరవ సలహాదారు వేదాంతం వెంకట రామ రాఘవయ్య (అమెరికా) ప్రకటించారు. ప్రముఖ కూచిపూడి సంగీత కళాకారులు విద్వాన్ మణి బొక్కా కుమారస్వామి జ్ఞాపకార్థం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో నాట్యగురువు వేమూరి సుధా కామేశ్వరి (కెనడా) తోపాటు రెండు తెలుగు రాష్ట్రాల్లో నృత్య ప్రచారం చేస్తున్న ప్రముఖ గురువుల శిష్యులైన60మంది కిపైగాకళాకారులుపాల్గొని నాట్య ప్రదర్శనలు ప్రదర్శించనున్నారని వెల్లడించారు. అలాగే నాట్యంలో నిష్ణాతులైన యక్షగానకంఠీరవడాక్టర్ పసుమర్తి శేషుబాబు(హైదరాబాదు), నాట్య విశారద భాగవతుల మోహనరావు(రాజమహేంద్రవరం) లనుసత్కరించనున్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సెకండరీ హెల్త్ సంచాలకులు కె వి ఎస్ చక్రధర్ బాబు పాల్గొంటారు. దీనికోసంకళాపీఠంసమీప ప్రాంతంలో ఏర్పాటు చేసిన పతాక స్తూపాన్ని తొలి వార్షికోత్సవ వేడుకలకు సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు.

శానిటేషన్‌పై స్పెషల్ డ్రైవ్

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: మండల కేంద్రమైన గుడ్లవల్లేరు గ్రామంలో సోమవారం స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ ను నిర్వహించారు. ఈ డ్రైవ్ గ్రామంలో పరిశుభ్రతను మెరుగుపరచడానికి, వ్యర్థాల నిర్వహణను సమర్థవంతంగా చేయడానికి, ప్రజారోగ్యాన్ని కాపాడటానికి దోహదపడుతుందని గుడ్లవల్లేరు పంచాయితీ కార్యదర్శి ఎ. జె.ఎల్ నరసింహారావు తెలిపారు. ఈ డ్రైవ్ లో భాగంగా దోమలు ప్రబలకుండా అబీట్ ద్రావణాన్ని పిచికారి చేయించారు.

హైస్కూల్‌కు కుర్చీల వితరణ

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: మండలంలోని పెంజెంద్ర జెడ్పీ పాఠశాల పూర్వ విద్యార్థి, కన్స్ట్రక్షన్ రంగానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త బొప్పన కష్ణప్రసాద్ రూ.10వేల విలువ చేసే కుర్చీలను సోమవారం వితరణగా ఇచ్చారు. సేవా దక్పథంతో విరాళంగా అందజేసిన కష?ప్రసాద్‌కు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.మహాలక్ష్మి, ఉపాధ్యాయ సిబ్బంది కతజ్ఞతలు తెలిపారు.

సమస్యల పరిష్కారానికి మీకోసం

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : కృష్ణాజిల్లా కలెక్టర్ కార్యాలయంలో అనేకమంది తమ సమస్యలను పరిష్కరించుకోవడానికి కలెక్టర్ కార్యాలయానికి వస్తూ ఉంటారు. దీనిలో అనేక సమస్యలు కలెక్టర్ స్వయంగా పరిష్కరించి అనేకమంది బాధితులకు ఊరటనిచ్చారు. 2025 సంవత్సరం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అనేక సమస్యలు పరిష్కరించారు. అయితే ఈ మీకోసం కార్యక్రమం 2025 సంవత్సరానికి ఇదే ఆఖరిది. ఈ ఆఖరి మీకోసం నిర్వహించి పాత సంవత్సరానికి వీడ్కోలు పలకనున్నారు. నూతన సంవత్సరకి ఆహ్వానం పలికి 2026 లో జనవరి 5వ తేదీన సోమవారం మరల మీకోసం కార్యక్రమం నిర్వహించనున్నారు.

ప్రయాణీకులను వేధిస్తున్న ఆర్టీసీ

-మచిలీపట్నం - మొవ్వకు తిరగని ఆర్టీసీ బస్సులు
-ఇబ్బందులు పడుతున్న ప్రయాణీకులు

విశాలాంధ్ర, కూచిపూడి : మచిలీపట్నం ఆర్టీసీ డ్రైవర్ పై ఇరువురు యువకులు దాడి చేసిన సంఘటనతో మచిలీపట్నం నుంచి కాజ, కోసూరు మీదుగామొవ్వకు వెళ్లే బస్సులు నిలిచిపోయాయి. దీనితో అటు కాలేజీలకు, హై స్కూలుకు వెళ్లే విద్యార్థినీవిద్యార్థులు ఇటు మొవ్వ నుంచి బందరు రాకపోకల కొనసాగించే ప్రయాణికులు తీవ్రఇబ్బందులు పాల్పడుతున్నారు. ఈ సంఘటన జరిగి పది రోజులైనా సిబ్బంది పట్టు విడవకపోవడంతో ప్రజాప్రతినిధులు గాని అధికారులు గానీ చర్యలు తీసుకోకపోవడంతో బస్సులు నడవడానికి బ్రేక్ పడింది. ఈ సంఘటన ఈనెల 20వ తేదీన జరిగింది.

మొవ్వ నుంచి మచిలీపట్నం వెళుతున్న బస్సును కోసూరు సెంటర్లో ఆపలేదన్న కారణంగా ఇద్దరు యువకులు కోసూరు సెంటర్ దాటిన తర్వాత గల పెట్రోల్ బంకు సమీపంలో బస్సును ఆపి డ్రైవర్ పై దాడి చేశారు. దీనిపై డ్రైవర్ ఉప్పాల రాఘవరావు ఇచ్చిన ఫిర్యాదుతో కూచిపూడి ఎస్ఐ పి శిరీష ఇరువురు యువకులపై కేసు నమోదు చేశారు. అయితే డ్రైవర్ దాడిపై నిరసన 21వ తారీకు నుంచి ఆ రూట్ లో తిరిగే బందరు డిపో ఆర్టీసీ బస్సులు నిలుపుదల చేయడంతో ప్రయాణికులు రాకపోకలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అలాగే మొవ్వ జూనియర్, డిగ్రీ కళాశాలకు, మచిలీపట్నంలోని విద్యాసంస్థలకు వెళ్లే విద్యార్థులు పడరాని పాటుపడుతున్నారు. పది రోజులుగా మచిలీపట్నంబస్సులు నిరవధికంగానిలిచిపోవటంతో ఆటో రిక్షాలకు గిరాకీ పెరిగింది. ఇప్పటికైనా ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా స్పందించి సమస్యను పరిష్కరించడానికి అధికారులతో చర్చలు నిర్వహించాలని పలువురు కోరుతున్నారు.

పేదలకు దుస్తుల పంపిణీ

విశాలాంధ్ర - గుడివాడ : బిషప్ జడ జనన్న ట్రస్టు అధ్వర్యంలో పేదలకు దుస్తులు పంపిణీ అభినందనీయమని ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర నాయకులు కంచర్ల సుధకార్ అన్నారు. సోమవారం హోలి చర్చి మనిస్ట్రీస్ యూద గోత్రపు సింహ గర్జనలో గుడ్‌మెన్‌పేటకు చెందిన దేవ సేవకులు బిషప్ జాడ జన్‌రాజు(జనన్న) అధ్వర్యంలో పేదలకు దుస్తులు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గుడ్‌మెన్ పేటలోని బిషప్ జడ జనన్న 2009 నుండి ప్రతి ఏడాది ఎంత మంది పేదలకు వస్త్రదానం చేయడం అనావాయితిగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి వార్డు అధ్యక్షుడు వేసుపోగు ఇమ్మనియేల్, హెూలి చర్చ్ సంఘ సభ్యులు, విశ్వాసులు, పాల్గొన్నారు.

8వ ప్రంపచ మాదిగ దినోత్సవం

విశాలాంధ్ర-గుడివాడ : స్థానిక 22వ వార్డులోని రైలుపేటలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు వర్ల సుబ్బారావు ఆధ్వర్యంలో 8వ ప్రపంచ మాదిగ దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు కంచర్ల సుధాకర్ పాల్గొని మాదిగ పెద్దలతో కలిసి కేక్‌కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర జిల్లా అధ్యక్షులు వర్ల సుబ్బారావు, సుధాకర్‌తో కలసి మాట్లాడుతూ మాదిగలు ఆర్థికంగా ఎదగాలంటే విద్య అవసరమని, ప్రతి ఒక్కరు తమ పిల్లలను విద్యావంతులను చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పసలాది శేఖర్‌బాబు, వేల్పుల నాగబాబు, పాల్, రాజేష్, కిరణ్, మరియుదాస్, పాల్గొన్నారు.

గుడ్లవల్లేరులో 240 కోడికత్తులు స్వాధీనం

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: మండల కేంద్రమైన గుడ్లవల్లేరు గ్రామ శివార్లలో గల మార్కెట్ యార్డ్ సమీపంలో కోడికత్తులు కలిగివున్నట్లు సోమవారం గుడ్లవల్లేరు ఎస్ఐ సత్యనారాయణకు సమాచారం రావడంతో ఆయన వారి సిబ్బందితో కలిసి ఆ ప్రదేశంలో తనిఖీ చేయగా కుంభ రామకృష? అనే వ్యక్తి వద్ద నుండి 240 కోడి కత్తులు స్వాధీనపరుచుకున్నారు. అనంతరం రామక ృష?ను అదుపులోనికి తీసుకుని జంతువుల పట్ల క్రూరత్వ నిరోధక చట్టం కింద గుడ్లవల్లేరు పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ సత్యనారాయణ కేసు నమోదు చేశారు.

కోడిపుంజుల దొంగల అరెస్టు

విశాలాంధ్ర-కృత్తివెన్ను : మండలంలోని సీతనపల్లి గ్రామ పంచాయతీ ఒంటిళ్ళు గ్రామంలో కోడిపుంజులను దొంగతనం చేసిన వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్ తరలించినట్లు ఎస్సై ఏ పైడి బాబు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. గుడ్లవల్లేరు చెందిన కొప్పర్తి అచ్చిబాబు, పేరం కొండల రాములు ఈ దొంగతనాలు

పాల్గొన్నట్లు ఎస్ఐ తెలిపారు. వీరి నుండి పది కోడి పుంజులను, ఒక బుల్లెట్టు మోటార్ స్వాధీనం చేసుకుని సోమవారం కోర్టుకు హాజరుపరచగా కోర్టు వారు రిమాండ్ విధించినట్లు ఎస్సై ప్రకటన లో పేర్కొన్నారు.

తడి, పొడి చెత్త వేరుచేయాలి

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : నగరంలోని కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ సోమవారం చెత్త సేకరణ, ఈ-ఆటోలు, తోపుడు బండ్ల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ డీకె. బాలాజీ పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. జిల్లా కలెక్టర్, డీపీఓ డా. జె. అరుణ స్వయంగా ఈ-ఆటోలను నడిపి ఆకర్షించారు. గ్రామాల్లో చెత్త సేకరణకు వివిధ రంగుల చెత్తబుట్టలతో ఈ ఆటోలు, తోపుడు బండ్లను ఏర్పాటు చేశామని, తడి,పొడి చెత్తను వేరుచేసి పారిశుధ్య సిబ్బందికి అందచేయాలని జిల్లా కలెక్టర్ డీకె. బాలాజీ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మీడియా ప్రతినిదులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 10 సూత్రాల అమలు ద్వారా వచ్చే 2047 సంవత్సరం నాటికి రాష్ట్రాన్ని స్వర్ణాంధ్ర ప్రదేశ్ గా తీర్చి దిద్దాలన్న లక్ష్యంతో పనిచేస్తుందని అన్నారు. స్వచ్ఛఆంధ్ర తో ప్రతి పల్లెటూరులో వ్యర్థాల నిర్వహణ తో ప్రణాళిక బద్ధంగా ముందుకెళ్తున్నామన్నారు శాస్త్రీయంగా ప్రభుత్వం చేపట్టిన ఒక మంచి కార్యక్రమం అని, జిల్లాలో 8 ఆటోలు, 171 తోపుడు బండ్లను చెత్త సేకరణకు గ్రామాలకు పంపిణీ చేస్తున్నామని, ప్రజలు తడి,పొడి చెత్తపై అవగాహన కలిగి వేరుచేసి పారిశుదద్య సిబ్బందికి అందజేయాలన్నారు. ప్రతి ఈ ఆటోలోనూ, తోపుడుబండ్లలోనూ ఆకుపచ్చ రంగు బుట్టలో తడి చెత్త, ఎరుపు రంగు బుట్టలో హానికర వస్తువులు, నీలం రంగు చెత్తబుట్టలో పొడిచెత్త వేయాలని కలెక్టర్ ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీపీఓ డా. జె. అరుణ, డీఎల్‌పిఓ రహంతుల్లా, ఏఓ సీతారామయ్య, పలువురు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

మినుములో కలుపు - సస్యరక్షణపై అవగాహన

విశాలాంధ్ర-అవనిగడ్డ : అవనిగడ్డ గ్రామంలో సాగు చేస్తున్న మినుము పంటను ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే) ఘంటసాల శాస్త్రవేత్తల బృందం సోమవారం క్షేత్రస్థాయిలో పరిశీలించింది. మినుములో కలుపు నియంత్రణ, సస్యరక్షణ పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. కేవీకే సమన్వయకర్త డా. డి. సుధారాణి మినుము సాగులో కాండం గజ్జి, బంగారు తీగ సమస్యలపై రైతులకు వివరించారు. ప్రస్తుత పరిస్థితుల్లో మినుము పంటలో మొక్కలు 20 రోజుల వయస్సు నుంచే చనిపోతున్నాయని, ముఖ్యంగా నీటి తడులు ఇచ్చిన తరువాత మొక్కలు మరింతగా నశిస్తున్నాయని తెలిపారు. దీనికి నివారణగా మెటలాక్సిల్ ం మాంకోజెబ్ మందును ఎకరానికి 400 గ్రాముల మోతాదులో పిచికారీ కాకుండా నేలను తడిచేలా ఉపయోగించాలని సూచించారు. అలాగే పొగాకు లద్దె పురుగు నియంత్రణకు నొవల్యూరాన్ మందును ఎకరానికి 200 ఎం.ఎల్ మోతాదులో పిచికారీ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ జయప్రద, శాస్త్రవేత్త రేవతి తదితరులు, స్థానిక రైతులు పాల్గొన్నారు.

పమిడిముక్కలలో రెవెన్యూ క్లినిక్

విశాలాంధ్ర-పమిడిముక్కల: మండలములో బుధవారం నుంచి పలు గ్రామాలలో రెవెన్యూ క్లినిక్ లు జరుగుతాయని తాసిల్దార్ కే నవీన్ కుమార్ తెలిపారు. ఈ సందరేగా ఆయన మాట్లాడుతూ ఈ క్లినిక్ లో భూ సేకరణ సంబంధిత సమస్యలు రీ సర్వే విస్తీర? సమస్యలు జాయింట్ ఎల్ బి ఎం సంబంధిత సమస్యలు పట్టాదారు పాసుపుస్తకాలు సుమోటో అడంగల్ కరెక్షన్ సంబంధిత సమస్యలు పరిష్కరిస్తారని రైతులు తమ ఆధారాలతో సిద్ధంగా ఉండాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎం. సునీత మండల సర్వేయర్ సురేష్ కుమార్ విఆర్ఓ కే. శివప్రసాద్ సర్వేయర్ బి. శ్రీనివాసరావు మరియు రైతులు పాల్గొన్నారు.

చిరుధాన్యాలతో ఆదాయం

విశాలాంధ్ర-కంకిపాడు : చిరు ధాన్యాల సాగు ద్వారా మహిళలకు ఆర్థిక సమృద్ధి తోపాటు ఆరోగ్య సమస్యలపై ఆరోగ్యం పై అవగాహన ఏర్పడుతుందని ఘంటసాల కమ్యూనిటీ హెల్త్ సైన్స్ సైంటిస్ట్ కృష్ణవేణి అన్నారు. కంకిపాడు మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం మహిళా రైతులకు మహిళా ఆర్గనైజేషన్ సభ్యులకు అవగాహన కల్పించారు. చిరుధాన్యల విలువలు వాటి యొక్క పెంపకం ఆరోగ్య సూచనలు ఇంటి ఆవరణలో కిచెన్‌లో గార్డెన్‌లో పెంచే పద్ధతి పుట్టగొడుగుల పెంపకం అవగాహన కల్పించారు. జిల్లా వనరుల కేంద్రం డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ కే జ్యోతి రమణి అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ కే శ్రీనివాసరావు ఏఓ బి పద్మజ ఏఈఓ కంకిపాడుకే మాధవి కంకిపాడు మండల వ్యవసాయ అధికారి ఉషారాణి వ్యవసాయ విస్తరణాధికారి భవాని వాణి తదితరులు పాల్గొన్నారు.

చైర్ పర్సన్‌ని కలిసిన కమిషనర్

విశాలాంధ్ర-పెడన : రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కమిషనర్ల బదిలీల్లో భాగంగా పొద్దుటూరు అసిస్టెంట్ కమిషనర్ గా విధులు నిర్వహించి, ఇటీవల పదోన్నతి పొంది పెడన మున్సిపల్ నూతన కమిషనర్ గా డి. కొండయ్య బాధ్యతలు స్వీకరించారు. అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ కటకం నాగకుమారి, ప్రసాద్, బొకే అందజేసి మర్యాదపూర్వంగా కలిశారు. నూతన కమిషనర్ కి మున్సిపల్ సిబ్బంది అభినందనలు తెలిపారు.

రూ.56 కోట్లతో అభివృద్ధి పనులు : ఎమ్మెల్యే కాగిత

విశాలాంధ్ర-పెడన : పెడన నియోజకవర్గంలోని ప్రజలందరికీ నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడమే లక్ష్యంగా రూ.56 కోట్లకు పైగా నిధులతో అభివ ృద్ధి పనులు చేపట్టినట్లు ఎమ్మెల్యే కాగిత క ృష? ప్రసాద్ తెలిపారు. గ్రామాల్లో అస్తవ్యస్తంగా ఉన్న విద్యుత్ వ్యవస్థను కూటమి ప్రభుత్వం గాడిలో పెడుతుందని ఆయన చెప్పారు. పెడన తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విద్యుత్ శాఖ అధికారులు ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది అనంతరం విద్యుత్ అధికారులతో ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందరేగా నియోజకవర్గ వ్యాప్తంగా చేపట్టనున్న అభివ ృద్ధి పనుల వివరాలను అధికారులు ఎమ్మెల్యే కాగిత క ృష? ప్రసాద్ గారికి తెలియజేశారు. పలు అభివ ృద్ధి పనుల పురోగతి నివేదికలను అధికారులు ఎమ్మెల్యే కృష? ప్రసాద్ కి అందజేశారు.అనంతరం క ృష? ప్రసాద్ మాట్లాడుతూ.... గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ వ్యవస్థలు అస్తవ్యస్తంగా ఉన్నాయన్నారు. ప్రమాద భరితంగా ఉన్న చోట్ల విద్యుత్తు లైన్ల మార్పు తదితర మైనర్ పనులను, చేపడుతున్నామని ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ తెలిపారు.

చోరీలకు పాల్పడుతున్న యువకుడి అరెస్టు

విశాలాంధ్ర-పెడన : పెడన పట్టణంలో వరుస దొంగతనాలకు పాల్పడుతున్న యువకుడిని పెడన పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకున్న డి.ఎస్.పి సిహెచ్ రాజా పర్యవేక్షణలో సిఐ నాగేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో పెడన ఎస్.ఐ.జి. సత్యనారాయణ సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి నేరస్తుడు ను పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రామిశెట్టి. మణికంఠ(తండ్రి నాగేశ్వరరావు) వయసు 29 సంవత్సరములు పెడన పట్టణం 6 వార్డు నివాసి చెడు వ్యసనాలకు బానిసై పట్టణంలో వరుస దొంగతనాలకు పాల్పడుతున్నారు. అతనిపై పెడన పోలీస్ స్టేషన్లో మూడు కేసులు నమోదు అయ్యాయి. నిందితుడి వద్ద నుంచి సుమారు 60 గ్రాముల బంగారం, 130 గ్రాముల వెండి అభరణాలు స్వాధీనం చేసుకున్నారు. అరెస్టు చేసి తగిన ఆధారాలతో మచిలీపట్నం స్పెషల్ మొబైల్ కోర్టులో హాజరు పరచగా జుడిషియల్ రిమాండ్‌కు పంపించారు.

గోదావరి-కృష్ణ కో- ఆపరేటివ్ నూతన పాలసీ విడుదల



విశాలాంధ్ర - గుడివాడ : చిన్నారుల ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని గోదావరి కృష్ణ కో-ఆపరేటివ్ సొసైటి భవిష్య 369 అనే పాలసీని ప్రారంభిస్తున్నట్లు సొసైటి చైర్మన్ మేడూరి జీవన్ తెలిపారు. సోమవారం స్థానిక కాకర్లవీధిలోని గోదావవి - కృష్ణ కో - ఆపరేటివ్ సొసైట్ బ్యాంచ్‌లో నూతన పాలసీని ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ జికె భవిష్య 369 పథకంలో చిన్నారుల పేరుమీదుగా రూ1లక్ష డిపాజిట్ చేస్తే ఆది 3సం॥లలో రూ1లక్ష 43వే9లు అవుతుందని, 6సం॥లకు రూ.2లక్షల పైచిలుకు, 9సం॥లకు 3లక్షల పైచిలుకు అవుతుందన్నారు. ఈ పాలసీని ప్రతి ఒక్కరు వినియోగించుకోవలన్నారు. ఈ కార్యక్రమంలో రిజినల్ హెడ్ జి.రామకృష్ణ, క్లసర్ హెడ్ వేణు, బ్యాంచ్ మేనేజర్ ఆర్.వినయ్, స్థానిక డైరెక్టర్లు బొగ్గపరపు తిరపతయ్య, ఎంఆర్‌కె ప్రసాద్, పుట్టి రంగనాయకులు, తదితరులు పాల్గొన్నారు.

రూ.కోటితో అభివృద్ధి పనులు

విశాలాంధ్ర-పెనమలూరు : పెనమలూరులో రూ 70 లక్షలతో నిర్మాణం పూర్తి చేసిన వాటర్ ట్యాంకులను ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే బోడే ప్రసాద్, రూ 36 లక్షల నిధుల మంజూరుతో పేద ప్రజలకు వైద్యం అందుబాటులో ఉండేవిధంగా యానాదుల కాలనీలో వెల్నెస్ సెంటర్ కు సోమవారం శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం 18 నెలల కాలంలో నియోజకవర్గంలో కోట్లాది రూపాయల అభివ ృద్ధి సంక్షేమంతో ప్రజలకు సేవలు అందిస్తున్నామని, గత ప్రభుత్వం రైతులు ప్రజలను మౌలిక సదుపాయాలు లేమితో తీవ్రంగా ఇబ్బందులకు గురి చేసిందన్నారు. సీఎం చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ నాయకత్వంలో రహదారుల అభివృద్ధితో పాటుగా గ్రామాలలో మౌలిక సదుపాయాలు కల్పన, సంక్షేమం, అమరావతి, పోలవరం, విశాఖ ఉక్కు కర్మాగార పటిష్టత అంశాలతో ప్రజల మద్దతు పొందగలిగామన్నారు. నూతన సంవత్సరంలో అమరావతి నిర్మాణం ద్వారా పారిశ్రామిక సాంకేతిక అభివ ృద్ధితో పాటు యువతకు ఉద్యోగావకాశాలు రాబోతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం మహాసభను విజయవంతం చేయండి

విశాలాంధ్ర-గుడివాడ : ఆల్ ఏపి బిసి ఓబిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వచ్చే నెల 4వ తేదిన విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రములో, అమరావతి ఉద్యోగుల మహాసభను విజయవంతం చేయాలని గుడివాడ నియోజకవర్గం బిసి ఐక్యవేదిక ఆహ్వాన కమిటీ కో-ఆర్డినేటర్స్ రావులకొల్లు వెంకట మల్లేశ్వరరావు, గులిపల్లి ప్రభాకర్‌రావు, అగస్తి ఆదివిష్ణువులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు కార్యక్రమ బ్రోచర్ ఆవిష్కరించారు. త సందర్భంగా వారు మాట్లాడుతూ కృష్ణాజిల్లా బిసి ఉద్యోగుల సంఘం ఆహ్వానం మేరకు గుడివాడ నియోజకవర్గ బీసీ ఐక్యవేదిక తరపున పూర్తి మద్దతు తెలిజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బిసి ఐక్యవేదిక నాయకులు కొలుసు రాజా, లోయ శివాజీ, వసంతవాడ దుర్గారావు, బోయిన సోమశేఖర్‌రావు, అర్నపల్లి పాండు, ఎమ్మార్ మోహన్‌రావు, మూడెడ్ల శ్రీధర్, కృష్ణాజిల్లా ఉద్యోగ సంఘ నాయకులు కనుమూరి ఆంజనేయప్రసాద్, నేలపాల సుబ్రహ్మణ్యేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ యూనిఫాం పరువు తీస్తున్నవారిపై చర్యలు తీసుకోవాలి : ఏఐవైఎఫ్ డిమాండ్

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): పోలీస్ యూనిఫాం పరువు తీస్తున్నవారిపై చర్యలు తీసుకోవాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు లంకా గోవిందరాజులు డిమాండ్ చేశారు. ప్రజలకు రక్షణగా నిలవాల్సిన బాధ్యతయుతమైన పోలీసు వృత్తిలో ఉండి, విధి నిర్వహణను విస్మరించి సోషల్ మీడియాలో 'స్టార్లు' కావాలని తపించడం అత్యంత దురదృష్టకరమన్నారు. విజయవాడ నగరంలో కొందరు ట్రాఫిక్ పోలీసులు అవగహన పేరుతో వీడియోలు చేస్తూ క్రమంగా పరిధి దాటి ప్రవర్తిస్తున్నారని పేర్కొన్నారు. యూనిఫాం గౌవరం, పవిత్రమైన పోలీస్ యూనిఫాం ధరించి కామెడీ షోలలో పాల్గొనడం, వెకిలి చేష్టలు చేదయం పోలీసు శాఖ ప్రతిష్టను దిగజార్చడమే అన్నారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం, ట్రాఫిక్ క్రమబద్దీకరణ చేయాల్సిన సమయంలో కెమెరాల ముందు ప్రదర్శనలు ఇవ్వడం వల్ల సామాన్య ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయని పేర్కొన్నారు. ప్రజలకు అవగాహన కల్పించడం వేరు, దాని ముసుగులో వ్యక్తిగత ఇమేజ్ కోసం ఆ వీడియోలను 'రీల్స్ చేస్తూ అక్కడితో ఆగకుండా ఇంకొక అడుగు ముందుకేసి యూనిఫాంతోనే కామెడీ షోలు వైపు వెళ్లడం పోలీసు నియమావళికి విరుద్దమన్నారు. ప్రజా సేవ కోసం కేటాయించిన సమయాన్ని సొంత పాపులారిటీ కోసం వాడుకోవడం పై ఉన్నతాధికారులు తక్షణమే స్పందించాలని కోరారు. కామెడీ షో కార్యక్రమాల్లో పాల్గొనాలకునే వారు తమ యూనిఫాం ధరించకుండా ఉండాలని, యూనిఫాం గౌరవాన్ని బజారున పడేయకూడదని చెప్పారు. ఇలాంటి ధోరణిని అరికట్టి పోలీస్ వ్యవస్థపై ప్రజలకు ఉన్న నమ్మకాన్ని కాపాడాలని పోలీస్ కమిషనర్, ఉన్నతాధికారులకు డిమాండ్ చేశారు.

పారిశుద్ధ్య కార్మికుల ఉద్యోగాలను

రాజకీయాలు చేయెద్దు

కార్మికులకు అన్యాయం జరిగితే ఉద్యమం తప్పదు : బుద్దే రాజా

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): విజయవాడ నగరపాలక సంస్థ నుండి జనరల్ బడ్జెట్ ద్వారా తీసుకుంటున్న కార్మికుల పోస్టులకు ద్వాక్రా గ్రూపులలో ఉండి ఇప్పటికే కాంట్రాక్ట్ పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు, కరోనా, వరదల సమయంలో పనిచేసిన కార్మికులకు సీనియారిటీ ప్రకారం పోస్టులలో అవకాశం కల్పించాలని విజయవాడ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం రాజరాజేశ్వరావుపేటలోని 57వ డివిజన్ శానిటరీ కార్యాలయం వద్ద కార్నర్ మీటింగ్ జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ నగర ప్రధాన కార్యదర్శి బుద్దే రాజా మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా నగరంలో అదనపు పారిశుద్ధ్య కార్మికుల అవసరం ఏర్పడినప్పుడు అనగా కరోనా, దసరా, భవాని మాలలు, స్వచ్ఛ సర్వేక్షన్, సిల్ట్ తొలగింపు, ఎన్ని కలు, అత్యవసర పనులు మరియు ఈ మధ్యకాలంలో వచ్చిన వర దలు సందర్భంగా అనేకమంది కాంట్రాక్ట్ కార్మికులు రెగ్యులర్ గా పనిచేయుచున్నారని అన్నారు. నగరంలో జరుగుతున్న ముఖ్యమైన కార్యక్రమాలలో పారిశుద్ధ్య కార్మికులు అవసరమైనప్పుడల్లా వీరు వచ్చి పని చేస్తున్నారని, వీరందరికీ పారిశుధ్య పనుల పట్ల పూర్తి అవగాహన ఉందని అన్నారు. వీరందరూ కూడా ఎప్పటినుండో ద్వాక్రా గ్రూపులలో కూడా ఉన్నారని తెలిపారు. పారిశుద్ధ్య కార్మికుల పోస్టులలో రాజకీయాలకు చేరాయని, పనిచేసే కార్మికులకు అవకాశం కల్పించకుండా రాజకీయ నాయకులకు కోటాల ప్రకారం పందేరం చేస్తే మున్సిపల్ యూనియన్ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. నగరపాలక సంస్థ నుండి అదనంగా తీసుకోనున్న పారిశుధ్య కార్మికుల పోస్టులకు సీనియారిటీ ప్రకారం తీసుకోకపోతే ఏఐటీయూసీగా ఉద్యమం చేస్తామని చెప్పారు. అవసరమైతే న్యాయపోరాటానికి కూడా సిద్ధంగా ఉంటామని తెలిపారు. తక్షణం రాజకీయాలు మానుకొని కష్టపడే వారికి అవకాశం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ గౌరవాధ్యక్షులు జడ్పీ జేమ్స్, కోశాధికారి తుపాకుల నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర ఎన్టీఆర్ జిల్లా

31 అర్ధరాత్రి రోడ్లపై వేడుకలకు అనుమతి లేదు

ప్రజల భద్రత దృష్ట్యా నూతన సంవత్సర వేడుకలకు కొన్ని ఆంక్షలు : సీపీ రాజశేఖరబాబు

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): నూతన సంవత్సరం 31వ అర్ధరాత్రి రోడ్లపై వేడుకలకు అనుమతి లేదని సీపీ. రాజశేఖరబాబు చెప్పారు. ప్రజల భద్రత దృష్ట్యా కొత్త సంవత్సర వేడుకల నేపథ్యంలో విజయవాడ నగరంలో పోలీసులు కఠిన ఆంక్షలు విధించామని పేర్కొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతిభద్రతల పరిరక్షణకు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు నగర పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు వెల్లడించారు. ఈ నెల 31 రాత్రి వేడుకలకు నగరంలోని బెంజ్ సర్కిల్, కనకదుర్గ ఫ్లైఓవర్‌తో సహా అన్ని ఫ్లైఓవర్లను మూసివేస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ నిబంధన జనవరి 13వ తేదీ వరకు రాత్రి వేళల్లో అమలులో ఉంటుందని తెలిపారు. నూతన సంవత్సర సంబరాల పేరుతో రోడ్లపైకి వచ్చి కేకులు కట్ చేయడం, బాణసంచా కాల్చడం, గుంపులుగా చేరి హడావుడి చేయడం వంటివి పూర్తిగా నిషేధించినట్లు సీపీ తెలిపారు. ముఖ్యంగా యువత అతివేగంగా వాహనాలు నడపడం, బైక్‌లపై ప్రమాదకర విన్యాసాలు చేయడం, సైలెన్సర్లు తీసి శబ్ద కాలుష్యం సృష్టించడం వంటివి చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిని పట్టుకునేందుకు ప్రత్యేక డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తామన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ట్రిపుల్ రైడింగ్ చేసే వారిపై కూడా కఠినంగా వ్యవహరిస్తామన్నారు. ప్రజలందరూ పోలీసులకు సహకరించి, కొత్త సంవత్సర వేడుకలను ప్రశాంత వాతావరణంలో తమ ఇళ్ల వద్దే జరుపుకోవాలని సీపీ రాజశేఖర్ బాబు సూచించారు.

రైలు కిందపడి యువకుడి ఆత్మహత్య

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : రైలు కిందపడి ఒక వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నట్లు రైల్వే హెడ్ కానిస్టేబుల్ సిహెచ్ అరవింధ్‌నాథ్ సోమవారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ప్రకారం అదివారం రాత్రి కొండపల్లి రైల్వేస్టేషన్ సమీపంలోని ఎల్లప్రోలు రైల్వేగేట్ చివర ఉన్న రైల్వేట్రాక్ వద్ద సుమారు 25 సం.లు ఉన్న యువకుడు రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నట్లు సమచారం అందింద న్నారు. ఘటనస్థలం వద్దకు వెళ్ళి పరిశీలించగా మృతుడు రెండు ముక్కలుగా పడి ఉన్నాడు. ఎత్తు 5.6 అడుగులతో చామన ఛాయ రంగు కలిగి ఉన్నాడు. శరీరంపై తెలుపు రంగు టీషర్టు, నలుపు రంగు కలర్ ఫ్యాంట్ ధరించి ఉన్నాడు. చాతీ ఎడమవైపు హిందీ బాషలో మా అనే పచ్చబొట్టు, కుడి చేతిలో ఆర్.ఆర్ ప్రేమ చిహ్నం మహాకల్ హిందీ భాషలో త్రిసూల్ చిహ్నం ఉన్న పుట్టమచ్చలు ఉన్నాయి. అంతకు మించి వివరాలు లభించలేదు.మృతుడు ఉత్తరాది ప్రాంతానికి చెందినవ్యక్తిగా అనుమానిస్తున్నామన్నారు. అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేశారు. వివరాలు తెలిసినట్లయితే విజయవాడ రైల్వేపోలీస్‌స్టేషన్లో గాని 9440627544, 9441469287లో సంప్రదించాలని ఆయన కోరారు.

సరిహద్దు చెక్‌పోస్టులపై డేగకన్ను

- సీసీ కెమేరాలతో పటిష్ట నిఘా
- యూరియా పక్కదారి పడితే సస్పెన్షన్ వేటే
- నిబంధనలు ఉల్లంఘిస్తే డీలర్ల లైసెన్సులు రద్దు
- కలెక్టర్ జి.లక్ష్మీశ హెచ్చరిక

విశాలాంధ్ర-విజయవాడ: జిల్లాలో యూరియా అక్రమ రవాణా, నిల్వలు, పక్కదారి మళ్లింపులను అరికట్టేందుకు అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్టుల వద్ద పటిష్ట నిఘా వ్యవస్థను అమలు చేస్తున్నామని, సీసీ కెమెరాలతో నిరంతర నిఘా ఉంటుందని, సమన్వయ శాఖలు క్రియాశీలంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశించారు.జిల్లాలో యూరియా పంపిణీ ప్రణాళిక, పక్కదారి పట్టకుండా తీసుకుంటున్న చర్యలు, రైతులకు నాణ్యమైన సేవలు అందించడంపై కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సోమవారం ఆర్‌డీవోలు, వ్యవసాయ, రెవెన్యూ, పోలీసు తదితర శాఖల అధికారులతో వీడియో కానొరెన్స్ నిర్వహించారు. ఈ సందరేగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ గత అక్టోబర్ 1 నుంచి డిసెంబర్ 28వ తేదీ వరకు జిల్లాలో మొత్తం 17,707 మెట్రిక్ టన్నుల యూరియా విక్రయాలు జరిగాయని.. వచ్చే మూడు రోజులకు 339 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం కాగా.. ప్రస్తుతం 5,236 మెట్రిక్ టన్నుల యూరియా కోఆపరేటివ్ సొసైటీల్లో, మార్క్‌ఫెడ్ గోదాముల్లో, రిటైల్/హెూల్‌సేల్ తదితరాల చోట్ల అందుబాటులో ఉన్నట్లు వెల్లడించారు. జిల్లాలో ఎక్కడా ఎరువుల కొరత లేదని, రైతులు ఎరువులను కొనుగోలు చేసినప్పుడు తప్పనిసరిగా డీలరు నుంచి రసీదు పొందాలని సూచించారు. డీలర్లు నిబంధనలు ఉల్లంఘించినా, కృత్రిమ కొరత సృష్టించినా, పక్కదారి పట్టించినా, ఎంఆర్‌పీ ధరల కంటే అధిక ధరలకు విక్రయించినా వారి లైసెన్సులు రద్దు చేస్తామని స్పష్టం చేశారు. ఎరువుల నియంత్రణ చట్టం (1985) ప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అధికారులు కూడా అప్రమత్తంగా ఉండాలని.. రైతులకు సేవలు అందించడంలో నిర్లక్ష్యం ప్రదర్శించినా, నిబంధనలు ఉల్లంఘించినా సస్పెన్షన్ తప్పదని స్పష్టం చేశారు. రెవెన్యూ, పోలీస్, వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ మండల స్థాయిలో పర్యవేక్షణతో అప్రమత్తంగా ఉండాలని, సమన్వయ శాఖల అధికారుల బృందాలు విస్తృత తనిఖీలు చేపట్టాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు. ఎరువులు, నానో ఎరువుల వినియోగంపైనా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు.సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి డీఎంఎఫ్ విజయకుమారి, అధికారులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానం అభినందనీయం

విశాలాంధ్ర, రెడ్డిగూడెం : నేషనల్ కోపరేటివ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ నిర్వహించిన అధ్యయనంలో రాష్ట్రస్థాయిలో రెడ్డిగూడెం ప్రాథమిక సహకారసంఘం ద్వితీయ స్థానం పొందటం అభినందనీయమని సంఘం చైర్మన్ ఉయ్యూరు సుబ్బారెడ్డి తెలిపారు. ఈ ఘనత సంఘంలో సభ్యులుగా ఉన్న రైతులకే చెందుతుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. సంఘం పొందిన ప్రోత్సాహక బహుమతిని డీసీసీబీ చైర్మన్ నెట్టెం రఘురాం చేతులమీదుగా అందుకోవటం జరిగిందన్నారు. ఇటు బాధ్యులు, అటు ఉద్యోగులు సమిష్టి నిర్ణయాలు తీసుకుంటూ, పారదర్శక విధానాలు అవలంభించటమే ఇందుకు కారణమన్నారు. రానున్న కాలంలో తమ సంఘం ద్వారా రైతులకు మరింత సంక్షేమాన్ని అందించటం ద్వారా అభివృద్ధికి కృషి చేయనున్నట్లు వివరించారు.

పంచాయతీ విభజనకై వినతి

విశాలాంధ్ర, విస్సన్నపేట : విస్సన్నపేట మండలం కలగర పంచాయతీని విభజన చేయాలని కోరుతూ కలగర పంచాయతీకి చెందిన ప్రముఖులు సోమవారం అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ పంచాయతీలో కలగర, లక్ష్మీపురం, ములగలపాటివారిగూడెం, రామచంద్రాపురం, రామచంద్రా పురం తండా గ్రామాలు ఉన్నాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు. పంచాయతీని విభజించి రామచంద్రపురం పంచాయతీని నూతనంగా ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. ప్రవాస భారతీయుడు వల్లభనేని గిరిబాబు, గరిమెళ్ల భాస్కరరావు, గరిమెళ్ల లోకేశ్వరరావు, దొడ్డ నరసింహారెడ్డి (అన్నబాబు), తుమ్మలపల్లి చెన్నారావు తదితరులు వినతిపత్రం అందజేసినవారిలో ఉన్నారు.

భక్తుల భద్రత విషయంలో రాజీపడే ప్రసక్తే లేదు

ముక్కోటి ఏకాదశికి అప్రమత్తంగా ఉండాలి : కలెక్టర్ జి.లక్ష్మీశ

విశాలాంధ్ర-విజయవాడ: ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయాలకు అధిక సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున, వారి భద్రత విషయంలో ఎలాంటి రాజీ ఉండబోదని కలెక్టర్ డా. జి. లక్ష్మీశ స్పష్టం చేశారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సమన్వయ శాఖల అధికారులతో కలెక్టర్ సోమవారం కలెక్టరేట్ నుంచి వీడియో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. మానవ సేవయే మాధవ సేవ అనే విషయాన్ని గుర్తెరిగి భక్తులు ఆధ్యాత్మిక వాతావరణంలో శ్రీ వేంకటేశ్వరస్వామి దర్శనం చేసుకునేలా చూడాలన్నారు. ముఖ్యంగా రద్దీ నియంత్రణ, ట్రాఫిక్ నిర్వహణ, పారిశుధ్యం, తాగునీటి సౌకర్యాలు, ప్రసాదాల పంపిణీ, వైద్య సేవలు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టిసారించాలని సూచించారు. చిన్నపాటి అవాంఛనీయ సంఘటనకు కూడా తావులేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, పోలీస్, రెవెన్యూ, దేవాదాయ శాఖల అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేందుకు కంట్రోల్ రూమ్‌లు సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. క్యూలైన్లు, బ్యారికేడింగ్ విషయంలో జాగ్రత్తగా ఉండాలన్నారు. సమావేశంలో జిల్లా ఎండోమెంట్ ఆఫీసర్ ఎస్.షణ్ముగం, ఆర్‌డీవోలు కావూరి చైతన్య, కె.బాలకృష్ణ, కె.మాధురి, వివిధ శాఖల అధికారులు, ఆలయాల ఈవోలు పాల్గొన్నారు.

జగ్గయ్యపేటలో ఫ్లెక్సీ తొలగింపు

విశాలాంధ్ర-జగ్గయ్యపేట : స్థానిక ఎన్ టి ఆర్ సర్కిల్ లో ఉన్న అంబేద్కర్ విగ్రహం కనిపించకుండా అవమాన పరుస్తూ అనధికారంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ బ్యానర్ ను సోమవారం జగ్గయ్యపేట మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు తొలగించారు. అనుమతులు లేకుండా ప్రజా స్థలంలో ఫ్లెక్సీ ఏర్పాటు చేయడం మున్సిపాలిటీ నిబంధనలకు విరుద్ధమని అధికారులు తెలిపారు.అంబేద్కర్ విగ్రహ దర్శనానికి ఆటంకం కలిగేలా బ్యానర్ ఏర్పాటు చేయడంతో స్థానికులు అభ్యంతరం మరియు ఆల్ ఇండియా యూత్ ఫెడరేషన్ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు కరిసే మధు వ్యక్తం చేయగా, సమాచారం అందుకున్న మున్సిపల్ సిబ్బంది అక్కడికి చేరుకుని వెంటనే ఫ్లెక్సీని తొలగించారు. ప్రజా స్థలాల్లో అనధికారికంగా ఫ్లెక్సీలు, హెూర్డింగులు ఏర్పాటు చేయడం వల్ల పట్టణ శుభ్రత, క్రమశిక్షణకు భంగం కలుగుతుందని అధికారులు పేర్కొన్నారు.భవిష్యత్తులో ఇలాంటి ఉల్లంఘనలు జరిగితే సంబంధిత వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ అధికారులు హెచ్చరించారు. ఈ సందరేగా కరిసే మధు మాట్లాడుతూ అంబేద్కర్ మనోభావాలు దెబ్బ తినేలాగా ఏర్పాటుచేసిన ఫ్లెక్సీ బ్యానర్ను తొలగించినందుకు మున్సిపల్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలియపరచి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలను వేసి నివాళులు అర్పించారు.

ప్రతి అర్జీపైనా ప్రత్యేక దృష్టి

పీజీఆర్ఎస్‌లో జిల్లాను ముందు వరుసలో నిలబెట్టాలి : కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

విశాలాంధ్ర-విజయవాడ: ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి అందుతున్న ప్రతి అర్జీపై అధికారులు ప్రత్యేక దృష్టిసారించి.. సమస్యలను వేగంగా, సమర్థవంతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో కలెక్టర్ లక్ష్మీశ.. జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.

రెవెన్యూ సేవలతో పాటు ఇళ్ల స్థలాలు, ఇళ్ల మంజూరు, ఉపాధి, పెన్షన్ మంజూరు తదితరాలకు సంబంధించి మొత్తం 202 అర్జీలను స్వీకరించగా వీటిలో రెవెన్యూకు సంబంధించి 49, పురపాలక పట్టణాభివృద్ధికి సంబంధించి 40, వైద్యఆరోగ్యానికి సంబంధించి 23, డీఆర్‌డీఏకు సంబంధించి 15, పోలీసు శాఖకు సంబంధించి 12, విద్యుత్ శాఖకు సంబంధించి 9 అర్జీలు ఉన్నాయి. ఈ సందరేగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించకుండా బాధ్యతాయుతంగా పనిచేయాలని అధికారులకు సూచించారు.

ప్రతి అర్జీని లోతుగా పరిశీలించి, నిర్దిత గడువులోగా పరిష్కరించి, తీసుకున్న చర్యల వివరాలను అర్జీదారులకు సరైనవిధంగా తెలియజేయాలని ఆదేశించారు. పీజీఆర్ఎస్ కార్యక్రమంలో జిల్లా రాష్ట్రస్థాయిలో ముందు వరుసలో నిలిచేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు.

ముఖ్యంగా భూసంబంధిత సమస్యలు, తాగునీరు, పారిశుధ్యం, సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ నాంచారరావు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర పద్మశాలి సంక్షేమ సంఘం ఆర్గనైజింగ్ సెక్రెటరీగా...ఏడుకొండలు

విశాలాంధ్ర-మైలవరం : మైలవరం ప్రస్తుత పద్మశాలియ సేవా సంఘం అధ్యక్షులు దునాకా ఏడుకొండలు రాష్ట్ర పద్మశాలియ సంక్షేమ సంఘం ఆర్గనైజింగ్ సెక్రెటరీగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 28-12-2025 తిరుపతిలో జరిగిన రాష్ట్ర కార్యవర్గం సమావేశంలో ప్రస్తుత రాష్ట్ర అధ్యక్షులు జి.వి.నాగేశ్వరరావు ఏడుకొండలు పేరును ప్రకటించారు. మైలవరం పద్మశాలియ సేవా సంఘ అధ్యక్షులుగా ఆయన శ్రీ భద్రావతి సమేత భావనాఋషి దేవాలయ అభివృద్ధికి చేస్తున్న కృషి అభినందనీయం. ఈ ఎన్నికపై మైలవరం పద్మశాలియ కార్యవర్గ సభ్యులు, పలువురు పెద్దలు ఏడుకొండలుకి శుభాభినందనలు తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

విశాలాంధ్ర, రెడ్డిగూడెం : రెడ్డిగూడెంలో 30న ఉదయం 10.30గంటల నుంచి విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు విద్యుత్‌శాఖ ఏఈ ఎం.కిరణ్‌కుమార్ తెలిపారు. తిరిగి సాయంత్రం 3.30గంటలకు సరఫరాను పునరుద్ధరిస్తారని ఆయన పేర్కొన్నారు. నూతనంగా ఏర్పాటు చేసిన విద్యుత్‌లైన్ల మరమ్మత్తుల కారణంగా ఈ నిర్ణయం తీసుకోవటం జరిగిందని, వినియోగదారులంతా సహకరించాలని ఆయన కోరారు.

6 నుంచి ఉరుసు ఉత్సవాలు

-ధర్మకర్త రావి రామ్మోహన్ రావు

విశాలాంధ్ర-విజయవాడ: హిందూ, ముస్లింలు ఐక్యంగా ఆరాధించే హజరత్ కాలే మస్తాన్ షా అవులియా బాబా 134వ ఉరుసు ఉత్సవాలు జనవరి 6 నుంచి ఘనంగా ప్రారంభం కానున్నాయని దర్గా ధర్మకర్త రావి రామ్మోహన్‌రావు తెలిపారు. గుంటూరులో జనవరి 6వ తేదీ మంగళవారం నుంచి 10వ తేదీ శనివారం వరకు అత్యంత వైభవంగా జరిగే ఉరుసు ఉత్సవాలకు భక్తులందరూ తరలి రావాలని కోరారు. విజయవాడలో అయన విలేకరుల సమావేశం నిర్వహించి, ఉర్సు పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రామ్మోహన్ రావు మాట్లాడుతూ హిందూ, ముస్లింలు ఐక్యంగా ఆరాధించే దైవం మస్తాన్ బాబా అని చెప్పారు. 134వ ఉరుసు ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. చాందిని అలంకరణతో ఉత్సవాలు ప్రారంభమవుతాయని, అదే రోజు అన్నదానం, రాత్రి 11 గంటలకు సందల్ (గంధం) ఊరేగింపు వేలాది మంది భక్తులతో కొనసాగుతుందని వివరించారు.

7న గంధం పంపిణీ, దీపారాధన, అనంతరం అన్నదానం జరుగుతాయని చెప్పారు. 8న ఆదివారం గ్యార్మి షరీఫ్(ఖురాన్ పఠనం) ఉంటుందన్నారు. తెల్లవారుజామున ప్రసాదం పంపిణీ, అన్నదానం చేయడం ఉంటాయని తెలిపారు. 9న సోమవారం భక్తులు ఏడాది పొడుగునా బాబావారికి భక్తిశ్రద్ధలతో సమర్పించుకున్న చద్దర్లు (శేష వస్త్రాలు) ఫకీర్లకు పంచుతామని వివరించారు. ఉరుసు ఉత్సవాలు మేళతాళాలు, కనక తప్పెట్లు, బుట్ట బొమ్మలు, కోలాటాలతో కన్నుల పండువగా జరుగుతాయని రామ్మోహన్ రావు వివరించారు. ఈ ఉత్సవాలలో ఉచిత ప్రథమ చికిత్సలతో పాటు ఉచితంగా మందుల పంపిణీ, నిత్యం అన్న సంతర్పణ ఉంటాయని తెలిపారు భక్తులందరూ తరలి వచ్చి బాబావారిని సందర్శించుకోవాలని రావి రామ్మోహన్ రావు, ఆయన సతీమణి రావి దూండేశ్వరి విజ్ఞప్తి చేశారు.

సురక్ష సైబర్ యాప్ పై బ్యాంక్ వినియోగదారులకు అవగాహన కల్పించాలి

ఎస్‌బిఐ చీఫ్ మేనేజర్ కు సీఐ గిరిబాబు లేక

విశాలాంధ్ర-తిరువూరు: సైబర్ నేరాలను కట్టడి చేయడమే లక్ష్యంగా పోలీస్ శాఖ ఏర్పాటు చేసిన సురక్ష సైబర్ సెక్యూరిటీ యాప్పై బ్యాంక్ వినియోగదారులకు విస్తృత అవగాహన కల్పించాలని తిరువూరు పోలీస్ స్టేషన్ సీఐ కె. గిరిబాబు సూచించారు. ఈ మేరకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తిరువూరు మెయిన్ బ్రాంచ్ చీఫ్ మేనేజర్ దాసరి నాగన్నకు సీఐ గిరిబాబు,ఏఎస్ఐ లక్ష్మి సోమవారం లేఖను అందజేశారు.ఆన్‌లైన్ మోసాలు, సైబర్ మోసాల బారిన పడకుండా ఖాతాదారులను రక్షించేందుకు సురక్ష యాప్ కీలకంగా ఉపయోగపడుతుందని వారు వివరించారు. బ్యాంక్ పరిధిలోని ఖాతాదారులు, ఖాతా తెరవడానికి వచ్చే వినియోగదారులకు యాప్ వినియోగంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

అనకాపల్లి రైలు అగ్నిప్రమాదంలో నున్న నివాసి చంద్రశేఖర్ సుందర్ మృతి

విశాలాంధ్ర-విజయవాడ (క్రైమ్) : వ్యాపార నిమిత్తం వెళ్లి స్వస్థలానికి తిరిగి వస్తుండగా, అనకాపల్లి వద్ద టాటా-ఎర్నాకులం రైలులో జరిగిన అగ్నిప్రమాదంలో విజయవాడ రూరల్ మండలం నున్న మామిడి మార్కెట్ సమీపంలో ఉన్న వెలగపూడి అపార్ట్‌మెంట్ లో ఉంటున్న చంద్రశేఖర్ సుందర్ (70) దుర్మరణం పాలయ్యారు. ఆదివారం అర్ధరాత్రి జరిగిన ఈ ఘటన కుటుంబ సభ్యులను తీవ్ర దిగ్భ్రాంతికి, దుఖానికి గురిచేసింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం, వస్త్ర వ్యాపారి సుందర్ వస్త్రాలు అమ్మిన తర్వాత వసూలు చేసిన డబ్బులతోపాటు బంగారం తీసుకుని రైలులో విజయవాడకు తిరిగి ప్రయాణమయ్యారు. బీ1 బోగీలో జరిగిన అగ్ని ప్రమాదంలో సుందర్ బ్యాగ్‌లో ఉన్న సుమారు రూ. 5.70 లక్షల నగదు, బంగారు ఆభరణాలుసహా వస్తువులన్నీ అగ్నికి ఆహుతయ్యాయి. చెన్నైకి చెందిన సుందర్‌కు ఇద్దరు కుమార్తెలు కాగా, ఒకరు బెంగళూరులో స్థిరపడగా, రెండో కుమార్తె కృతిక కుటుంబం నున్నలో నివాసం ఉంటోంది. దీంతో మూడు సంవత్సరాల క్రితం సుందర్ కుటుంబం కూడా నున్నకు వచ్చింది. అతని కుమార్తె కృతిక ఒక ప్రైవేట్ బ్యాంకులో పనిచేస్తుండగా, ఆమె భర్త ఉదయశేఖర్ విజయవాడలోని యాక్సిస్ బ్యాంకులో ఉద్యోగం చేస్తున్నారు. సుందర్, అతని భార్య వనిత వెలగపూడి అపార్ట్‌మెంట్‌లోనే కుమార్తె పై అంతస్తులో నివసిస్తున్నారు. టాటా-ఎర్నాకులం రైలు ఎక్కే ముందు, సుందర్ తన భార్యతో మాట్లాడి, విజయనగరంలోని వ్యాపారుల నుండి డబ్బు వసూలు చేసిన తర్వాత తిరిగి వస్తానని చెప్పారు. అయితే, రైలులో జరిగిన అగ్నిప్రమాదం అతని జీవితాన్ని విషాదకరంగా ముగించింది. అతని మరణవార్త తెలియడంతో కుటుంబ సభ్యుల దుఃఖం మరింత తీవ్రమైంది. అధికారులు పోస్ట్‌మార్టం పూర్తి చేసి, సోమవారం సాయంత్రం సుందర్ మృతదేహాన్ని నున్నలోని వెలగపూడి అపార్ట్‌మెంట్‌కు పంపించారు. ఇదిలావుండగా, టాటా - ఎర్నాకుళం రైలులో జరిగిన అగ్ని ప్రమాదంలో సజీవ దహనమైన వ్యక్తిని తొలుత విజయవాడకు చెందిన చంద్రశేఖర్ సుందర్‌గా గుర్తించారు. ఆ తర్వాత అతను నున్నలోని అపార్ట్‌మెంట్‌లో నివాసం ఉంటున్నట్లు తెలియడంతో, పోలీసులు, మీడియా అపార్ట్‌మెంట్‌కు వెళ్లారు. అయితే, అప్పటికే తీవ్ర దుఃఖంలో ఉన్న కుటుంబ సభ్యులు ఎవరినీ తమ అపార్ట్‌మెంట్‌లోకి అనుమతించలేదు. కాగా, చంద్రశేఖర్ సుందర్ అంత్యక్రియలు మంగళవారం నిర్వహించనున్నారు.

విశాలాంధ్ర
గుంటూరు జిల్లా

కుమ్మర శాలివాహన సంక్షేమ సంఘం డైరీ ఆవిష్కరణ

విశాలాంధ్ర-వట్టిచెరుకూరు : ఆంధ్రప్రదేశ్ కుమ్మర శాలి వాహన సంక్షేమ సంఘం గుంటూరు జిల్లా 2026 సంవత్సరం డైరీని గుంటూరు స్థానిక గార్డెన్స్ సెంటర్‌లో గల సంఘ కార్యాలయంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పారేళ్ళ బసవేశ్వరరావు, గుంటూరు జిల్లా అధ్యక్షులు ఇందుర్తి శివన్నారాయణ ఆవిష్కరించారు. బసవేశ్వరరావు మాట్లాడుతూ జిల్లాలోని సంఘీయులకు కొంత సమాచారం మేరకు ఈ డైరీ ఉపయోగపడుతుందని అన్నారు. ఇందుర్తి శివన్నారాయణ మాట్లాడుతూ ఈ డైరీ మన సంఘం అభివృద్ధి కోసం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు ఆకారపు అంకమ్మరావు, ప్రధాన కార్యదర్శి పిడతల నాగమల్లేశ్వరరావు, కోశాధికారి నిమ్మకూరు రమేష్, యువజన అధ్యక్షులు మామిళ్ళపల్లి సుబ్బారావు, పట్టణ అధ్యక్షులు యనగందుల పూర్ణచంద్రరావు, తాడికొండ నియోజకవర్గ అధ్యక్షులు వరికల్లు నాగమల్లేశ్వరరావు, జిల్లా నాయకులు కొండవీటి రాములు, నిడమానూరు రమేష్, రాజవరపు శివ నాగేశ్వరరావు, వల్లూరి రామాంజనేయులు, ముట్లూరి పూర్ణచంద్రరావు, యలమందరావు, అద్దంకి అనిల్, అద్దంకి గోపి తదితరులు పాల్గొన్నారు.

సైన్స్ ఫెయిర్‌తో సృజనాత్మకత మెరుగు

విశాలాంధ్ర-తాడేపల్లి : సైన్స్ ఫెయిర్‌తో విద్యార్థుల్లో సృజనాత్మకత పెంపొందుతుందని స్కూల్ అఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ వైస్ చైర్మన్ ప్రొఫెసర్ ఎస్.విజయభాస్కరరావు (ఏపీఎస్‌సీహెచ్‌ఈ) అన్నారు. సోమవారం కుంచనపల్లి గీతాంజలి స్కూల్లో సైన్స్ ఫెయిర్ జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ వైస్ చైర్మన్ ప్రొఫెసర్ ఎస్.విజయభాస్కరరావు (ఏపీఎస్‌సీహెచ్‌ఈ) ముఖ్యఅతిథులుగా హాజరై విద్యార్థుల ప్రయోగాలను వీక్షించారు. ఈ క్యాంపును సందర్శించి విద్యార్థులందరిని అభినందించారు. ఈ కార్యక్రమంలో గీతాంజలి స్కూల్ కరస్పాండెంట్ మున్నంగి రమాదేవి, మున్నంగి హారిక, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పవన్ కళ్యాణ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిని అరెస్ట్ చేయాలని ఫిర్యాదు

విశాలాంధ్ర-తాడేపల్లి : సోషల్ మీడియాలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌పై అనుచిత పోస్టు పెట్టిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని కోరుతూ సోమవారం తాడేపల్లి పోలీస్ స్టేషన్‌లో జనసేన పార్టీ తాడేపల్లి మండల అధ్యక్షులు సామల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జనసేన నాయకులు ఫిర్యాదు చేశారు. ఇప్పటంలో ఇండ్ల నాగేశ్వరమ్మను పరామర్శించిన పవన్ కళ్యాణ్ ఫోటో వక్రీకరించి సోషల్ మీడియాలో బంగారాజు అనే వ్యక్తి పోస్ట్ పెట్టారని, అతనిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా సంయుక్త కార్యదర్శి బడే కోమలి, నాయకులు జొన్న రాజేష్, ఎంటీఎంసీ ఉపాధ్యక్షుడు సాధు చంద్రశేఖర్, మండల ప్రధాన కార్యదర్శి తిరుమలశెట్టి శ్రీధర్, కార్యదర్శి చాముండేశ్వరి దేవి, ఇండ్ల జగదీష్, ఇప్పటం గ్రామ అధ్యక్షులు గాజుల రాంబాబు, నాయకులు బెల్లంకొండ వెంకటనారాయణ, శంకర మల్లికార్జునరావు, మన్నెం రమేష్, తిరుమలశెట్టి రాము, ఇండ్ల పానయ్య పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాల్లో ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-పెదకాకాని: మండలంలోని వెనిగండ్ల, తక్కెలపాడు, ఉప్పలపాడు గ్రామాలలోని ప్రైవేటు ఎరువుల దుకాణాలను స్థానిక వ్యవసాయ అధికారి కె.రమణ కుమార్ ఆకస్మికంగా తనిఖీలు నిర్వహిం చారు. ఈ తనిఖీలలో యూరియా నిల్వలు, వాటి అమ్మకాల, ఇతర ఎరువుల లభ్యత గురించి తనిఖీ చేయునప్పుడు వెనిగండ్ల గ్రామంలో రెండు దుకాణాలలో సరైన అనుమతి పత్రాలు, బిల్లులు లేకపోవటం వలన 4.35 మెట్రిక్ టన్నుల ఎరువులను అమ్మకాలు నిలిపివేశారు. ఈ ఎరువులు విలువ రూ.1.40 లక్షలు, ఇంకా మండలంలో ఎవరైనా అధిక రేట్లకు, సరైన పత్రాలు లేకుండా ఎరువులు అమ్మితే వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

సంక్షిప్తతే కవితకు జీవం

విశాలాంధ్ర-వట్టిచెరుకూరు : గుంటూరు జిల్లా రచయితల సంఘం ప్రతినెలా నిర్వహిస్తున్న కవిత్వంతో కాసేపు కార్యక్రమం ఈ నెల గ్రూపు సభ్యులు మేడిశెట్టి సుభద్రాక్రిష్ణ గృహంలో సోమవారం సాయంత్రం నిర్వహించారని సంఘం ప్రధాన కార్యదర్శి ఎస్‌ఎం సుభాని తెలిపారు. ముఖ్యఅతిథిగా ప్రముఖ విమర్శకురాలు డాక్టర్ సిహెచ్ సుశీలమ్మ, ఆత్మీయ అతిధిగా సరస్వతి పుత్ర డాక్టర్ భూసురపల్లి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ముందుగా కవి పాణిరావు రచించిన 'నీరెళ్ళిపోతున్నా నది నాతోనే' వచన కవితా సంపుటి గురించి డాక్టర్ భూసుర పల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ చాలా చక్కటి భావనలతో మంచి మంచి పదబంధాలతో కవితలు బాగున్నాయని, చేతిలో ఉండాల్సిన పుస్తకమని ప్రశంసించారు. అందులోని 'సహచరి' కవితను చదివి వినిపిస్తూ జీవిత భాగ స్వామి గురించి అంత చక్కటి అనుభూతిని ఆవిష్కరించిన పాణిరావును అభినందిం చారు. డాక్టర్ సిహెచ్ సుశీలమ్మ మాట్లాడుతూ కవితలలో సంక్షిప్తతకు ప్రాధాన్యం ఇవ్వాలని, దానివలన కవిత గాఢత పెరిగి మనసుకు హత్తుకుంటుందని, జీవితసారం మొత్తం అందులో చూపించవచ్చని సూచించారు. ఈనాటి కార్యక్రమానికి నూతన సభ్య లుగా కనకదుర్గ, సనత్ కుమార్ రావటం సంతోషమని, ఇలా ప్రతి నెలా కవుల కల యిక కుటుంబ ఆత్మీయతలను పంచుతోందని అన్నారు. ఈపూరి వెంకటరెడ్డి కవుల ప్రాముఖ్యతను, తెలుగుభాషను కొనియాడుతూ చేసిన పద్యగానం అలరించింది. ఈ కార్యక్రమంలో బండికల్లు జమదగ్ని, నానా, శ్రీవశిష్ఠ సోమేపల్లి, పాణిరావు, సోమేపల్లి విజయలక్ష్మి, భూసురపల్లి విజయలక్ష్మి, నారిశెట్టి విజయలక్ష్మి, మేడిశెట్టి సుభద్రాక్రిష్ణ, సంబరాజు రమణి, తాటికోల పద్మావతి, యక్కంటి పద్మావతి, సనత్ కుమార్, కనకదుర్గ పాల్గొన్నారు.

భారత్ బంద్‌కు జలీల్ మద్దతు



విశాలాంధ్ర-మంగళగిరి : కేంద్రంలోని బీజేపీ మినహాయించి అన్ని జాతీయ పార్టీలతో కలిపి మార్చి 5వ తేదీన భారత్ బంద్‌కు పిలుపునిస్తున్నట్లు నవరంగ్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు షేక్ జలీల్ తెలిపారు. సోమవారం మంగళగిరి గౌతమ బుద్ధా రోడ్డులో ఉన్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి జలీల్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జలీల్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యం, రాజ్యాంగ పరిరక్షణ లక్ష్యంగా ఈ బంద్ చేపట్టినట్లు పేర్కొన్నారు. భారత స్వాతంత్ర్యం కోసం తమ ముత్తాతలు, తాతలు అనేక త్యాగాలు చేసి పోరాటాలు చేశారని ఆయన గుర్తుచేశారు. రాష్ట్రంలో అంబేద్కర్ సూచించిన రాజ్యాంగ పాలన కాకుండా 'రెడ్ బుక్' పాలన నడుస్తోందని విమర్శలు చేశారు. ఈ విధానాలపై ప్రజలు చైతన్యం చెందాలని, ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు.

బుర్రి కుమార్ రాజుకు ఘన సత్కారం

విశాఖపట్నం : ఆంధ్రా యూనివర్సిటీ కన్వెన్షన్ సెంటర్‌లో విశాఖ పుస్తక మహోత్సవం సందర్భంగా శ్రీ శ్రీ సాహిత్య వేదికగా శ్రమ కవనం పై నిర్వహించిన శతాధిక కవి సమ్మేళనంలో ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్సీ శర్మ, తెలకపల్లి రవి, గంటేడ గౌరు నాయుడు, నల్లి ధర్మారావు పాల్గొని కవి రచయిత, జిల్లా గ్రంథాలయ కార్యదర్శి బుర్రి కుమార్ రాజు శ్రమే నా ఆయుధం అంటూ కవితా గానం చేసిన సభికుల ప్రశంసలందుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు మెమెంటో, ప్రశంసా పత్రంతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు కవులు ప్రశంసలందుకున్నారు.

వేగవంతంగా సమస్యల పరిష్కారానికే
రెవెన్యూ క్లినిక్‌ల నిర్వహణ: కలెక్టర్

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: జిల్లాలో రెవెన్యూ సమస్యలు వేగవంతంగా పరిష్కారం కోసం రెవెన్యూ క్లినిక్‌లను నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా తెలిపారు. సోమవారం శంకరన్ సమావేశ మందిరంలో పీజీఆర్ఎస్‌లో నిర్వహించిన రెవెన్యూ క్లినిక్‌లో కలెక్టర్ తమీమ్ అన్సారియా పాల్గొని అర్జీలను స్వీక రించారు. తెనాలి, గుంటూరు రెవెన్యూ డివిజన్ సంబంధించి తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సింహా, ఆర్డీవో శ్రీనివాసులు 18 మంది మండలాల తహ సిల్దార్లు, రెవెన్యూ ఉద్యోగులు మండలానికి సంబం ధించి పూర్తి రెవిన్యూ రికార్డులతో రెవిన్యూ క్లినిక్ లకు హాజరయ్యారు. రెవిన్యూ అంశాలకు సంబం ధించి అడంగల్‌లో విస్తీర్ణాల సవరణలు, మార్పులు, చేర్పులు, భూ స్వభావ మార్పులు, 22ఏ నుంచి తొలగింపులు, హద్దురాళ్ల ఏర్పాటు, మ్యూటేషన్లకు సంబంధించి మొత్తం 40 అర్జీలను ప్రజలు అందించారు. రెవెన్యూ సేవలకు సంబం ధించిన అన్ని అర్జీలను దరఖాస్తుదారులతో రెవిన్యూ సిబ్బంది ఆన్లైన్లో వెంటనే నమోదు చేయించారు. సుమోటో కలెక్షన్స్, అడంగల్ విస్తీర్ణాల మార్పులు, చేర్పులకు సంబం ధించి మండల స్థాయిలో ఫారం 8 నోటీసులు సిద్ధం చేసి అందించారు. సర్వేకి సంబంధించిన వాటికి నోటీసులు సిద్ధం చేసి సర్వే చేసే తేదీని దరఖా స్తుదారులకు అందించారు. 22ఏ లిస్టులో తొల గింపు, భూ స్వభావం మార్పుకు సంబంధిం చిన అర్జీలను మండల స్థాయిలో పూర్తిగా వెరిఫికేషన్ చేసి రెవెన్యూ డివిజన్ స్థాయిలో వెరిఫికేషన్ చేసి జిల్లా కలెక్టర్ కార్యాలయంకు ప్రతిపాదనలు అందించేందుకు నిర్దేశిత కాల పరిమితిని దరఖాస్తుదారులకు తెలియజేశారు.

పీజీఆర్ఎస్‌కు 348 అర్జీలు

సోమవారం సమావేశ మందిరంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజలు వ్యక్తిగత, సామాజిక అంశాలపై 348 అర్జీలు అందించారు. కలెక్టర్ తమీమ్ అన్సారియా, జిల్లా రెవెన్యూ అధికారి ఖాజావలి, డిప్యూటీ కలెక్టర్ గంగరాజు ప్రజల నుంచి అర్జీల స్వీకరించారు.

డాక్టర్ నందకిషోర్‌కు జాతీయ అవార్డు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఎ)ప్రతి ఏటా జాతీయ స్థాయిలో ఇచ్చే ఉత్తమ రాష్ట్ర అధ్యక్షుని అవార్డు 2024-25 సంవత్సరానికి ఏపీ రాష్ట్ర అధ్యక్షునిగా పని చేసిన డాక్టర్ గార్లపాటి నందకిషోర్‌కు లభించింది. ఈ అవార్డును గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఈ నెల 27, 28 తేదీల్లో నిర్వహించిన ఐఎంఎ జాతీయ సదస్సులో ఏర్పాటు చేసిన అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో గుజరాత్ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ శంకర్ చౌదరి, రాజ్యసభ సభ్యులు మాన్య నాయక్, ఐఎంఎ జాతీయ అధ్యక్షులు డాక్టర్ దిలీప్ బన్సాలి, జాతీయ కార్యదర్శి సర్బరీ దత్త తదితరుల సమక్షంలో ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ చైర్మన్ జైయ్ షా చేతుల మీదుగా డాక్టర్ నందకిషోర్ అందుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర శాఖకు చెందిన ఐఎంఎ మాజీ జాతీయ అధ్యక్షులు డాక్టర్ జి.సమరం, రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ నాగళ్ళ కిషోర్, డాక్టర్ సీహెచ్ శ్రీనివాసరాజు, ప్రస్తుత అధ్యక్షులు డాక్టర్ ఎస్.బాలరాజు, ఏపీ మెడికల్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ డి.శ్రీహరిరావు, ఐఎంఎ మాజీ కార్యదర్శి డాక్టర్ పి.ఫణిధర్, ఐఎంఎ గుంటూరు శాఖ అధ్యక్షులు డాక్టర్ టి.సేవకుమార్, ఐఎంఎ సీజీపీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ఎంవివి మురళీమోహన్, డాక్టర్ వి.మహేష్, డాక్టర్ డి.భరత్ కుమార్ ఉన్నారు.

స్పీడ్ బ్రేకర్లు నిర్మించాలి: సీపీఐ

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : నగర అభివృద్ధిలో భాగంగా నూతనంగా నిర్మిస్తున్న రోడ్లు స్పీడ్ బ్రేకర్లు లేకపోవడం వల్ల యాక్సిడెంట్లు అవుతున్నాయని, కొత్తగా వేసిన రోడ్డుకు స్పీడ్ బ్రేకర్లు వేయాలని సీపీఐ నగర కార్యదర్శి ఆకిటి అరుణ్ కుమార్ విజ్ఞప్తి చేశారు. పలు సమస్యల పరిష్కారం నిమిత్తం నగరపాలక సంస్థ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో డిప్యూటీ కమిషనర్ సీహెచ్.శ్రీనివాసరావుకు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆకిటి అరుణ్ కుమార్ మాట్లాడుతూ గుంటూరు పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలలో స్పీడ్ బ్రేకర్ల సమస్య ఒకటని, పాఠశాలలు, హాస్పిటల్స్, ప్రధాన కూడళ్ళలో స్పీడ్ బ్రేకర్లు లేకపోవడం వల్ల అనేక ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ఆకతాయిలు అతివేగంతో వాహనాలు నడుపుతూ ప్రజలకు తీవ్ర ఇబ్బందులు గురి చేస్తున్నారని, తక్షణమే స్పీడ్ బ్రేకర్లు నిర్మించాలని, స్పీడ్ బ్రేకర్లకు జీబ్రా లైన్లు వేయాలని ఆయన డిమాండ్ చేశారు. అభివృద్ధి పనులను కేవలం గుంటూరు నగరంలోనే కాకుండా పేద, అట్టడుగు వర్గాల ప్రజలు అత్యధికంగా నివసించే శివారు ప్రాంతాలకు మళ్ళించాలని కోరారు. రోడ్లు, సైడు కాలువలు అభివృద్ధి చెందిన ప్రాంతాలలోనే పదేపదే జరుగుతున్నాయని, ఆ నిధులన్నీ దుర్వినియోగమవుతున్నాయని ధ్వజమెత్తారు. ఏ రోజుకారోజు కూలి పనులు చేసుకుని బ్రతికే అత్యధిక ప్రజలు ఉన్న ప్రగతినగర్, సీఆర్ నగర్ తదితర ప్రాంతాలలో సుమారు 20 సంవత్సరాల నుంచి జీవనం కొనసాగిస్తూ ఉన్నా నేటికీ కనీస సదుపాయాలు లేవని విమర్శించారు. సీపీఐ నగర కమిటీ సభ్యులు నూతలపాటి చిన్న, రావుల అంజిబాబు, విరిగినేని వెంకటేశ్వర్లు, జంగాల చైతన్య తదితరులు పాల్గొన్నారు.

మెంబర్‌షిప్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : యువజన కాంగ్రెస్ సంస్థాగత ఎన్నికలలో భాగంగా యువజన కాంగ్రెస్ గుంటూరు జోనల్ ఎన్నికల అధికారి త్రిభువన గుంటూరు జిల్లా కాంగ్రెస్ కార్యాలయానికి సోమవారం విచ్చేశారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు చిలక విజయ్ కుమార్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కట్టా జవహర్ బాబు, రాష్ట్ర ఉపాధ్యక్షులు పవన్ తేజ, పగడాల ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి సునీల్ ఆయనను శాలువాతో సత్కరించారు. త్రిభువన్ మాట్లాడుతూ జనవరి 7 నుంచి 16 తేది వరకు నామినేషన్, జనవరి 26 నుంచి ఫిబ్రవరి 26వ తేది వరకు జరిగే మెంబర్‌షిప్ కార్యక్రమాన్ని జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ మహమూద్, బొట్ల బ్రహ్మం, రేనిమిశెట్టి హనుమంతరావు, రాము, షేక్ మున్ని, గాలం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఏటీఎం మూత.. వినియోగదారుల అవస్థలు

విశాలాంధ్ర-పెదనందిపాడు : పాతబస్టాండు సెంటర్‌లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు సంబంధించిన ఏటీఎం గత మూడు నెలలుగా మూతపడడంతో వినియోగదారులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. కనీసం ఏటీఎం ఎందుకు మూతపడిందో, ఎప్పటినుంచి పున:ప్రారంభిస్తారో సమాచారం ఏటీఎం వద్ద ఉంచాలని సంబంధిత అధికారులకు స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

క్షయవ్యాధిని అంతం చేయాలి: మానస

విశాలాంధ్ర, తెనాలి : గవర్నమెంటు హాస్పటల్ నందు హ్యాండ్ ఎక్సరే మీద ట్రెనింగ్ కార్యక్రమం జరిగింది. గుంటూరు డిస్ట్రిక్ట్ టిబి కంట్రోల్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మానస మాట్లాడుతూ 2030 నాటికి గుంటూరు జిల్లాలో క్షయ వ్యాధి లేకుండా నిర్మూలించేందుకు ప్రతి ఒక్క ఉద్యోగి ప్రయాసపడాలని పేర్కొన్నారు. హ్యాండ్ ఎక్సరే ట్రైనర్ సాయి మాట్లాడుతూ ఈ హ్యాండిల్ ఎక్సరే గ్రామాలలోకి కూడా తీసుకుని వెళ్ళి క్షయవ్యాధి అనుమానిత ప్రజలకు కూడా ఎక్సరే తీయవచ్చని ఏఐ ద్వారా వారికి టిబి ఉందోలేదో గుర్తించవచ్చని తెలిపారు. గుంటూరు జిల్లా టిబి ఆఫీసర్స్, ల్యాబ్ సూపర్వైజర్స్, ట్రీట్‌మెంట్ సూపర్వైజర్స్, టిబి హెల్త్ విజిటర్స్, ప్రైవేట్ పబ్లిక్ కో ఆర్డినేటర్ వి.రాజశేఖరం, డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ సౌజన్య, డాట్‌ప్లస్ సూపర్వైజర్, డి.హెచ్ ఎక్సరే టెక్నీషియన్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

సమర్ధవంతమైన పోలీసింగ్‌తో
నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ

- కోర్టు శిక్షల్లో చరిత్రాత్మక పురోగతి
- నేర విశ్లేషణ నివేదిక వెల్లడించిన జిల్లా ఎస్పీ వకుల్ జిందల్

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : సమర్ధవంతమైన పోలీసింగ్‌తో నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిర క్షణ దిశగా గుంటూరు జిల్లా పోలీస్ శాఖ విశేష కృషి చేస్తుందని గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలి పారు. గుంటూరు జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం నిర్వహించిన వార్షిక మీడియా సమావేశంలో 2025 సంవత్సరానికి సంబంధించిన 'నేర విశ్లేషణ నివేదిక'ను ఎస్పీ వివరించారు. 2025 సంవత్సరంలో గుంటూరు జిల్లా పోలీస్ పరిధిలో మొత్తం 8,937 నేరాలు నమోదు కాగా, 2024లో ఇవి 10,252గా ఉన్నాయని, గత సంవత్సరంతో పోలిస్తే 13 శాతం నేరాల తగ్గుదల నమోదైంద న్నారు. గంజాయి, ఇతర మాదకద్రవ్యాల దుష్ప్రభావాలు, రౌడీలపై నిఘా, పీడీ యాక్ట్, పీఐటీ ఎన్‌డీపీఎస్ యాక్ట్ అమలు, ట్రాఫిక్ నిబంధనలు, ఎస్సీ/ఎస్టీ చట్టాలు, మహిళలు- వృద్ధులు-పిల్లల హక్కులపై విస్తృతంగా నిర్వహించిన సదస్సుల ఫలితంగా దాడి కేసులు 7 శాతం, ఆస్తి చోరీ కేసులు 3 శాతం, మోసాలు, ఇతర నేరాలు 25 శాతం వరకు తగ్గాయన్నారు. ఆస్తి చోరీ నేరాలు 2024లో 1,054 కేసులు నమోదు కాగా, 2025లో 1,090 కేసులు నమోదయ్యాయని, అంతర్రాష్ట్ర దొంగల ముఠాలను అదుపులోకి తీసుకొని రూ.11.88 కోట్ల విలువైన ఆస్తి రికవరీ చేయడమే కాకుండా, గత సంవత్సరాల కేసులకు సంబంధిం చిన 176 కేసుల్లో బాధితులకు ఆస్తి తిరిగి అందజేయడం జరిగిందని వెల్లడించారు. 2025 సంవత్సరంలో 76 అత్యాచారం కేసులు నమోదు కాగా, ఇది గత సంవత్సరంతో పోలిస్తే 6 శాతం తక్కువ అని, ఈ కేసుల్లో ఎక్కువ శాతం ప్రేమ వ్యవహారాలకు సంబంధించిన టెక్నికల్ రేప్ కేసులుగా గుర్తించబడ్డాయన్నారు. 2025లో రోడ్డు ప్రమాద మరణాలు 322గా నమోదై, 2024లోని 429 కేసులతో పోలిస్తే 25 శాతం తగ్గుదల సాధ్యమైందన్నారు. నాన్-ఫాటల్ ప్రమాదాలు కూడా 7 శాతం తగ్గాయని చెప్పారు. సైబర్ నేరాలు 2025లో 102 నమోదు కాగా 2024తో పోలిస్తే 10 శాతం తగ్గాయని, బాధితుల నుంచి పోయిన రూ.1.47 కోట్లకు పైగా నగదును బాధితులకు అందజేయడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీలు జీవీ రమణమూర్తి(అడ్మిన్), ఏ.హనుమంతు(ఏఆర్), ఎస్సీ డీఎస్పీ గొట్టిపాటి శ్రీనివాసులు, ఎస్బీ సీఐ అలహరి శ్రీనివాస్, డీసీఆర్‌బీ సీఐ నరసింహారావు, వెల్ఫేర్ ఆర్ఐ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

కళాశాలలో 'పీసీఓడీ'పై అవగాహన

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : మహిళల్లో నేడు పెరుగుతున్న పాలిసిస్టిక్ ఓవరీ సిండ్రోమ్'ను సరైన వ్యాయామం, సమతుల ఆహారం ద్వారా నియంత్రించ వచ్చని ప్రముఖ గైనకాలజిస్ట్, అహల్య ట్రస్ట్ డైరెక్టర్, గుంటూరు పార్లమెంట్ టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ శనక్కాయల రాజకుమారి అన్నారు. సోమవారం మోతడకలోని చలపతి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ విద్యార్థినీలకు పీసీఓడీపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జీవనశైలిలో మార్పులు, ఒత్తిడి, ఆహారపు అలవాట్లు అనేవి ఎటువంటి సమస్యలకు దారితీస్తాయో ఆమె విద్యార్థినీలకు వివరించారు. విద్యార్థినీలపై జరుగుతున్న హింసను ధైర్యంగా ఎదుర్కోవాలని సూచించారు. ఈ విషయంలో ఎటువంటి సమస్యలు ఎదురైనా కుటుంబ సభ్యులు, కళాశాల యాజమాన్యం లేదా చట్టపరమైన సహాయం తీసుకోవడంలో వెనుకాడవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కొల్లా నాగ శ్రీనివాసరావు, అడ్మిషన్స్ డీన్ డాక్టర్ కె.కిరణ్ కుమార్, బేసిక్ సైన్సెస్ అండ్ హ్యూమానిటీస్ విభాగాధిపతి అండ్ ఉమెన్ ఎంపవర్‌మెంట్ సెల్ కన్వీనర్ డాక్టర్ బి.తులసిరాణి, ఏఐ విభాగం హెచ్ఓడీ అండ్ ఐఐసీ కన్వీనర్ ఎస్.శాంతిప్రియ తదితరులు పాల్గొన్నారు.

చలపతి కాలేజీలో 'స్క్రబ్ టైఫస్'పై అవగాహన

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : చలపతి కాలేజీ ఆఫ్ ఫార్మసి ఆధ్వర్యంలో ఈ నెల 25వ తేదీ నుంచి 29వ తేదీ వరకు మోతడక గ్రామంలో 'స్క్రబ్ టైఫస్'పై అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాలేజీ బి.ఫార్మసి మొదటి సంవత్సరం..ద్వితీయ సంవత్సరం విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నల్లాని వెంకట రామారావు మోతడకలోని ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థినీ, విద్యార్థులకు స్క్రబ్ టైఫస్ గురించి అవగాహన కల్పించారు. అది సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. స్క్రబ్ టైఫస్ వ్యాధి మోతడక పరిసర ప్రాంతాల ప్రజలకు సోకకుండా చలపతి విద్యా సంస్థల అధినేత వైవి ఆంజనేయులు మరెన్నో అవగాహన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. అలాగే తొలుత స్క్రబ్ టైఫస్ గురించిన కరపత్రాలు గ్రామస్తులకు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో చలపతి కళాశాల అధ్యాపకులు డాక్టర్ ఎం.సాయి గణేష్, ఇ.పూర్ణ కాంత్‌రెడ్డి, డి.సుభాషిని తదితరులు పాల్గొన్నారు.

నేడు పుస్తకావిష్కరణ సభ

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: ఫాసిజం అంటే ఏమిటి ? ఫాసిజాన్ని ఎలా ఎదుర్కోవాలి ? పుస్తకావిష్కరణ సభ మంగళవారం సాయంత్రం 5 గంటలకు స్థానిక బ్రాడీపేట సీపీఎం కార్యాలయంలోని కొరటాల సమావేశ మందిరంలో జరుగుతుందని పుస్తక రచయిత రమేష్ పట్నాయిక్ సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ప్రోగ్రెసివ్ ఫోరం ఎస్.హనుమతరెడ్డి అధ్యక్షతన జరిగే ఈ పుస్తకావిష్కరణ సభకు ముఖ్యఅతిథిగా ప్రముఖ ఆర్థిక వేత్త, రాజకీయ విశ్లేషకులు డాక్టర్ పరకాల ప్రభాకర్ హాజరుకానున్నారు. శాసనమండలి సభ్యులు కేఎస్ లక్ష్మణరావు, సోషల్ సైన్సెస్ ట్రస్ట్ విజయవాడ ఎ.జగన్నాథరావు, పుస్తక రచయిత రమేష్ పట్నాయిక్ పుస్తక పరిచయం చేస్తారు.

వీవీఐటీయూలో హిస్టరీ కాంగ్రెస్ సమావేశాలు

విశాలాంధ్ర-పెదకాకాని : రాష్ట్రంలో చరిత్రపై పరిశోధనలు ప్రోత్సహించేందుకు ఏర్పాటు చేయబడ్డ ఆంధ్రప్రదేశ్ హిస్టరీ కాంగ్రెస్ 48వ వార్షిక సమావేశాలు వాసిరెడ్డి వెంకటాద్రి ఇంటర్నేషనల్ టెక్నలాజికల్ యూనివర్సిటీలో జనవరి 3, 4 తేదీల్లో నిర్వహించనున్నట్లు ఆంధ్రప్రదేశ్ హిస్టరీ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ మొవ్వా శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ సమావేశాలకు సంబంధించిన ప్రచార ప్రతులను వీవీఐటీ విశ్వవిద్యాలయం ఛాన్సలర్ వాసిరెడ్డి విద్యాసాగర్, ప్రో-ఛాన్సలర్ వాసిరెడ్డి మహదేవ్, వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కొడాలి రాంబాబు విడుదల చేశారు. ఈ సందర్భంగా మొవ్వా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ వైజ్ఞానిక పద్ధతులలో చరిత్ర అధ్యయనాన్ని ప్రోత్సహించడం, ఆంధ్రప్రదేశ్‌లో చరిత్ర పరిశోధనల ప్రగతిని మూల్యాంకన చేయడం ఈ సమావేశాల ముఖ్య ఉద్దేశం అని అన్నారు. అవగనిగడ్డ శాసనసభ్యులు, భాషా సేవకులు డాక్టర్ మండలి బుద్ధప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరై రెండు రోజుల పాటు జరగనున్న ఈ సమావేశాలను ప్రారంభించనున్నట్లు తెలిపారు. పాలకసభ్య రాలు వాసిరెడ్డి ప్రత్యూష, రిజిస్ట్రార్ డాక్టర్ వై.మల్లికార్జున రెడ్డి, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ హిస్టరీ ప్రొఫెసర్ ఎస్.మురళీ మోహన్, డీన్ ఆఫ్ అకడమిక్స్ డాక్టర్ కె.గిరిబాబు, పబ్లికేషన్ డివిజన్ సంధానకర్త మోదుగుల రవికృష్ణ హాజరయ్యారు.

తాడిశెట్టి మురళీమోహన్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ప్రముఖ పారిశ్రామికవేత్త, టీడీపీ నాయకులు తాడిశెట్టి మురళీమోహన్ జన్మదిన వేడుకలు ఈవివి యువ కళావాహిని ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. గుంటూరు నవభారత్ నగర్‌లో జరిగిన వేడుకల్లో తాడిశెట్టి మురళీమోహన్ అభిమానుల సమక్షంలో జన్మదిన కేక్‌ను కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మీయులు, కార్యకర్తల సమక్షంలో జన్మదిన వేడుకలు జరుపుకోవటం సంతోషంగా ఉందన్నారు. ఈవివి యువ కళావాహిని అధ్యక్షులు వెచ్చా కృష్ణమూర్తి మాట్లాడుతూ తాడిశెట్టి మురళీమోహన్ భవిష్యత్‌లో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం తాడిశెట్టి మురళీమోహన్ చేతుల మీదుగా పేదలకు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుంకర సతీష్ కుమార్, కొండబోయిన శ్రీను, అన్నంరాజు సాయిరాం, అడపా కాశీ విశ్వనాథం, మాదా రాధా తదితరులు పాల్గొన్నారు.

నేడు బాలోత్సవం

విశాలాంధ్ర-పెదనందిపాడు : స్థానిక పీఏఎస్ కళాశాలలో తేళ్ల నారాయణ విజ్ఞాన కేంద్రం, జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో పెదనందిపాడు, కాకుమాను మండలాల ఉన్నత పాఠశాలల విద్యార్థులతో నేడు మొదటిసారిగా బాలోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు దొప్పలపూడి రమేష్ బాబు సోమవారం తెలిపారు. ఈ బాలోత్సవ కార్యక్రమంలో విద్యార్థులకు చిత్రలేఖనం, తెలుగుపద్యాలు, వ్యాసరచన, గ్రూపుసాంగ్స్, కోలాటం తదితర విభాగాలలో పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేస్తారని ఆయన తెలిపారు. రెండు మండలాలలోని ఉన్నత పాఠశాలల విద్యార్థులు బాలోత్సవ కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

క్వారీ బ్లాస్టింగ్‌లు ఆపాలని పేదల వినతి

విశాలాంధ్ర-ఫిరంగిపురం : మండల కేంద్రంలోని ఫిరంగిపురం కొండ చుట్టూ నివాసముంటున్న పేద బడుగు బలహీన వర్గాల ప్రజలు ఈ కొండ క్వారీల బ్లాస్టింగులతో దుమ్ము దూళితో బ్లాస్టింగ్ శబ్దాలతో నానా అవస్థలు పడుతూ తమ కుటుంబాలతో రాత్రిం బవళ్లు నిత్యం నరకయాతన అనుభవిస్తున్నామని మాకు న్యాయం జరగాలని కోరుతూ గొల్లపాలెం గ్రామ ప్రజలు సోమవారం రోడ్డెక్కారు. ఆదివారం రాత్రి సమయంలో సోమవారం తెల్లవారుజామున కొండ సర్వే నెంబరు 134/628లో ఓం శ్రీ ఎంటర్ప్రైజెస్, వినాయక కృప, శ్రీ వినాయక కృప గ్రానైట్‌ల క్వారీల నుంచి ఉదయం ఆదివారం రాత్రి, సోమవారం పేలిన బ్లాస్టింగ్లతో తమ ఇళ్లపై పెద్ద సైజు రాళ్లు వేగంగా వచ్చి పడి రేకులు పగలడమే కాక ఒక్కసారిగా గోడలు పగిలి నివాసాల మధ్య పెద్ద సైజు రాళ్లుపడటంతో అందరం భయభ్రాంతులకు గురయ్యామని, ఏమిటి మాకు శిక్ష ఏం పాపం చేశామని ఆవేదన వ్యక్తం చేశారు. అదేగాక ఇంటి నుంచి బయటికి లోపలికి అత్యవసరాలు కోసం తిరిగే సమయంలో కూడా భయం గుప్పెట్లో పెట్టుకొని బ్రతకాల్సి వస్తుందని తాహశీల్దార్ వద్ద సోమవారం వినతిపత్రం అందించి తమ గోడును వెలిబుచ్చారు. ఈ కొండ క్వారీల్లో జరుగుతున్న పరిస్థితులను అధికారులకు పలుమార్లు చెప్పినప్పటికీ ఈ రోజుకి ఏ ప్రభుత్వ అధికారులు పట్టించుకోకపోవడం బాధా కరంగా ఉందన్నారు. కొండ చుట్టూ నిర్వహిస్తున్న గ్రానైట్ క్వారీలు యజమానులతో గ్రామంలో కొందరు కుమ్మక్కై నెల మాముళ్ళకు అలవాటుపడి క్వారీ యజమానులకు సహకరించడం ఒక కారణమైతే క్వారీలు విషయమై ఫిర్యాదు చేసే వారిపై మేము ఎమ్మెల్యే, మంత్రి తాలూకా అంటూ బెదిరిస్తూ అక్రమ కేసులు బనాయించి నోళ్లు నొక్కేస్తున్నారని ప్రజలు ఆరోపణలు చేశారు. ఇప్పటికైనా క్వారీలను నిలుపుదల చేసి తమ కుటుంబాలకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

ఎలక్ట్రిక్ స్కూటర్ 'టీవీఎస్ ఆర్బిటర్' ప్రారంభం

విశాలాంధ్ర-వట్టిచెరుకూరు : ప్రముఖ ద్విచక్ర వాహన డీలర్ అయిన పయనీర్ టీవీఎస్ షోరూమ్‌లో సరికొత్త ఎలక్ట్రిక్ స్కూటర్ 'టీవీఎస్ ఆర్బిటర్'ను పయనీర్ టీవీఎస్ సీఈఓ రాఘవేంద్ర సోమవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా షోరూమ్ అడ్మిన్ ఇన్‌ఛార్జ్ మహేష్ కొత్త స్కూటర్ ప్రత్యేకతలను వివరించారు. 3.1 కెడబ్ల్యూహెచ్ బ్యాటరీతో ఒక్క ఛార్జింగ్‌పై 158 కిలో మీటర్లు ప్రయాణించవచ్చని, 14 అంగుళా ఫ్రంట్ వీల్, క్రూయిజ్ కంట్రోల్, హిల్ హోల్డ్ అసిస్టె, 34 లీటర్ల భారీ బూట్ స్పేస్, ఈ స్కూటర్ ధర కేవలం ఒక లక్షా నాలుగు వేల, ఆరు వందలు మాత్రమేనని ఆయన వివరించారు. తొలి రోజు స్కూటర్ బుక్ చేసుకున్న కస్టమర్లకు పయనీర్ టీవీఎస్ సీఈఓ రాఘవేంద్ర వాహనాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పయనీర్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రకటన

ఇందుమూలంగా గుంటూరుజిల్లా, తాడేపల్లి మండలం, వడ్డేశ్వరం గ్రామ వాస్తవ్యులు జూకూరు బాలయ్య గారి భార్య జూకూరు జయశ్రీ గారి తరుపున తెలియ జేయునది ఏమనగా.. ఆమె తాతగారైన తులాబందుల చిన్న బ్రాహ్మణయ్య గారి వీలునామా ది. 12-8-1969 ద్వారా సంక్రమించిన 0.36 ఎకరాల విస్తీర్ణము గల పొలము సర్వే నెం.34-3 (పట్టా దాఖలా 997డి, నెం.24) వడ్డేశ్వరం, మరియు తల్లిగారైన తులాబందుల వీరరాఘవమ్మ గారి ది.13-10-1984 వీలునామా ద్వారా సంక్రమించిన పొలము 0.68 యకరములు సర్వే నెం.34-3 (పట్టా దాఖలా 997.డి.నెం.25) మరియు 0.75 యకరములు, సర్వే నెం. 34-3 (పట్టా దాఖలా 997 డి.నెం.31)

ఈ పైన ఉదహరించిన ఆస్తులు మొత్తము 1.79 యకరములు ఆమె తాతగారు ది. 04-03-1970న మరియు ఆమె తల్లిగారు ది. 05-10-2021 పరమ పదించిన నాటి నుండి సదరు ఆస్తి మా క్లయింటుకు సర్వ హక్కులతో సంక్రమించి వున్నదని ఈప్రకటన ద్వారా తెలియజేయడమైనది. సదరు ఆస్తి మా క్లయింటుకు చెందుట ఎవరికైనా ఏమైనా అభ్యంతరములు వున్న యెడల ఈప్రకటన తేదీ నుండి 7 రోజులలో ఈ క్రింద వారికి తెలుపగలరు. గడువు పిదప వచ్చిన అభ్యంతరములు స్వీకరించ బడవు.

షెడ్యూలు : గుంటూరుజిల్లా, తాడేపల్లి మండలం, వడ్డేశ్వరం గ్రామం సర్వే నెం. 34-3 లో గల 1.79 యకరముల భూమికి హద్దులు :
తూర్పు : రైల్వే వారి తాలూకు భూమి,
దక్షిణం : కత్తిక మల్లికార్జునరావు పొలం,
పడమర : కత్తిక చౌదరయ్యగార్ల పొలం,
ఉత్తరం : ఇతరుల నివేశ స్థలములు.

ఇట్లు
కెత్తె పూర్ణచంద్రరావు, అడ్వకేట్,
ఫ్లాట్ నెం. 503, యస్.యస్.రెసిడెన్సీ, శాంతినగర్,
మాసాబ్‌ట్యాంకు, హైదరాబాద్ - 5000028,
సెల్ నెం. 98492 77808

విశాలాంధ్ర
పల్నాడు జిల్లా

ఎమ్మెల్యే భాష్యంకు బాలయ్య కృతజ్ఞతలు

విశాలాంధ్ర -పెదకూరపాడు: నరసరావుపేట పార్లమెంటరీ ఉపాధ్యక్షులుగా నియమించిన మండల పరిధిలోని జలాలపురం గ్రామానికి చెందిన పాడిపండ్ల బాలయ్యకు పెదకూరపాడు మండల టిడిపి బృందం సోమవారం స్థానిక శాసనసభ్యులు భాష ప్రవీణ్‌ను ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వంగా కలిసిన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా టిడిపి కార్యదర్శి అత్తిమల రమేష్, మండల పార్టీ అధ్యక్షులు ఏటుకూరి బ్రహ్మయ్య, గల్లా బాబురావు, బెల్లంకొండ రాంగోపాలరావు, భాష,ఆంజనేయులు, జిల్లా టిడిపి ఉపాధ్యక్షురాలు షేక్ ముంతాజ్, అశుముల, గల్లా శివ, వడ్లమూడి అప్పారావు, అంద్ర ప్రసాదు, జంగాల ప్రసాదు, గుడిపూడి బాబురావు, నందిగ ఆశీర్వాదం, తాళ్లూరు మార్కు తదితరులు పాల్గొన్నారు.

ఆప్షన్-3 గృహాలను ప్రారంభించాలి : డీఈ

విశాలాంధ్ర- మాచర్ల : గత ప్రభుత్వంలో మున్సిపల్ పరిధిలో మంజూరైన వెంచర్ లలో ఆప్షన్ -3 క్రింద మంజూరైన గృహాలను కాంట్రాక్టర్లు వెంటనే పూర్తి చేయాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హౌసింగ్ డిఈ బాలాజీ నాయక్ హెచ్చరించారు. సోమవారం డిఈ బాలాజీ నాయక్ తన కార్యాలయంలో కాంట్రాక్టర్లు, సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఆన్ లైన్‌లో వ్యత్యాసం ఉన్న ఇండ్లను కాంట్రాక్టర్లు వెంటనే మొదలు పెట్టాలన్నారు. కార్యక్రమంలో ఏఈ సాతులూరి మరియదాసు, వర్కిన్స్పెక్టర్‌లు అలీ, కిన్నెర తేజ, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

కౌశల్ క్విజ్ పోటీలో జిల్లా విద్యార్థి ప్రథమ స్థానం

విశాలాంధ్ర-చిలకలూరిపేట: పసుమర్రులోని శ్రీ మద్ది కామయ్య జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థి షేక్ మొహమ్మద్ ముస్తాక్ (8వ తరగతి) పల్నాడు టీం రాష్ట్రస్థాయి కౌశల్ క్విజ్ పోటీలో ప్రథమ స్థానం సాధించాడు. తిరుపతిలో ఈనెల 27న జరిగిన ఈ పోటీల్లో రాష్ట్రవ్యాప్తంగా 37,500 మంది విద్యార్థులు పాల్గొన్నారు. పల్నాడు జిల్లా నుంచి రెండు టీములు ప్రాతినిధ్యం వహించగా, ముస్తాక్ టీం ప్రథమ స్థానం దక్కించుకుంది. ఈ సందర్భంగా సోమవారం పాఠశాలలో జరిగిన అభినందన సభలో ముస్తాక్‌ను ప్రధానోపాధ్యాయులు వై. హనుమంతరావు, స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ కోట సుదర్శన్, 15వ వార్డు కౌన్సిలర్ జాలాది సుబ్బారావు పూర్వ విద్యార్థి సంఘ నాయకులు గద్దె హరిబాబు, వీరగంధం ధనుంజయ రావు తదితరులు అభినందించారు. వీరగంధం ధనుంజయరావు రూ.1000 బహుమతి అందించారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ చేతులమీదుగా ముస్తాక్ మెమెంటో, మెడల్, సర్టిఫికెట్, రూ.5000 నగదు బహుమతిని అందుకున్నాడు. ఈ విద్యార్థి విజయానికి కారణమైన సైన్సు ఉపాధ్యాయులను కూడా పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు

ముస్తాబైన వెంకటేశ్వర స్వామి ఆలయం

విశాలాంధ్ర-రాజుపాలెం: మండల కేంద్రమైన రాజుపాలెం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ పద్మావతి గోదా సమేత వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ఉత్తర ద్వారా వైకుంఠ ఏకాదశి పర్వదినాన తెల్లవారు జామున 5,గంటల నుండి స్వామి వారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్త పొత్తూరి.వెంకట రమా సుబ్బారావు దంపతులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని కోరారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు దేవాలయాన్ని అత్యంత సుందరంగా తీర్చిదిద్దారు. భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేశారు. ఆలయాన్ని విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరించారు. ప్రతి ఏడాది జరిగే ఈ కార్యక్రమానికి మండలంలోని కాకుండా వివిధ గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలిరానున్నారు. ఉత్తర ద్వారం గుండా స్వామి వారిని దర్శించుకునేందుకు భక్తులు అత్యంత ఉత్సాహం చూపిస్తారు. అందుకు తగినట్లుగా ఆలయ ప్రాంగణంలో భక్తులు సౌకర్యార్థం ఆలయ కమిటీ వారు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

మూడు గ్రామాల్లో రీసర్వే

విశాలాంధ్ర-రెంటచింతల : మూడు గ్రామాలలో రీసర్వే పనులు ఆరంభించినట్లు తహశీల్దార్ మేరి కనకం తెలిపారు. రెంటచింతల, పాలువాయి. గోలి గ్రామాలలో రెవెన్యూ అధికారులు ప్రజాప్రతినిధులతో కలసి వీధులలో ప్రదర్శనలు చేశారు. రైతులు సర్వే అధికారులకు సహకరిస్తే తక్షణమే భూ సమస్యలు పరిష్కారం ఆవుతాస్తున్నారు. పశర్లపాడులో జనవరి 2 నుంచి గ్రామ సభలు నిర్వహించి 747 పాస్ పుస్తకాలు హక్కుదార్లకు అందజేస్తామన్నారు. మిట్టగుడిపాడు, మల్లవరం, మంచిట్లు, రెంటాలలో త్వరలో పంపిణీ జరుగుతోంది. కార్యక్రమంలో వీఆర్వో, సర్వేయర్లు పాల్గొన్నారు.

CHANGE OF NAME/SURNAME

I, **Thanda Hasan Ahmed** (Old Name) S/o. Mr. T. Cinna Saida, R/o. D.No. 7-98, Karempudi(V&Md), Palnadu District situated in the state of Andhra Pradesh have Change my name to **Thanda Hasan Ahmad(New Name)**, S/o. Mr. T. Chinna Saida. Hereafter my name is known as **Thanda Hasan Ahmad**. By **Thanda Hasan Ahmad.**

బహిరంగ ప్రకటన

మా క్లయింటు శ్రీ తోట శివయ్య గారి కుమారుడు శ్రీ తోట వెంకట కోటేశ్వర రావు, నివాస డోర్.నెం. 36-77, శ్రీ పుల్లప్ప వారి వీధి, పురుషోత్త పట్టణం పోస్ట్, చిలకలూరుపేట(మం), పల్నాడు జిల్లా వారి సంజాయిషీ మేరకు యావన్మందికీ తెలియజేయునది ఏమనగా, మాక్లయింటు తోట శివయ్యగారి కుమారుడు తోట వెంకట కోటేశ్వర రావు ఈ దిగువ షెడ్యూలు ఆస్తిని విడుదల(లేటు) సంజీవ నాయుడు గారి కుమారుడైన శ్రీ లక్ష్మీ నారాయణ గారి ద్వారా రిజిష్టర్డ్ దస్తావేజు నెం.1217/2025 తేది. 10-02-2025గా పొందియున్నారు. సదరు ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ లింకు దస్తావేజులు అయిన సవరణ దస్తావేజు నెం.19766/2018 తేది.19-12-2018, రిజిష్టర్డు విక్రయ దస్తావేజు నెం.3946/2008 తేది. 14-08-2008 మరియు ఇరు పార్టీల ఒప్పంద అంగీకార పత్రము నెం. 3947/2008 తేది. 14-08-2008, యస్.ఆర్.ఓ. చిలకలూరిపేట గల దస్తావేజులను జిరాక్స్ నిమిత్తము తేది.19-10-2025న చిలకలూరిపేట రిజిస్ట్రారు ఆఫీసు వద్దకు తీసుకొనివచ్చు క్రమంలో మార్గమధ్యలో పోయినది. సదరు దస్తావేజులకొరకు ఆ చుట్టుప్రక్కల ఎంత విచారించినను, వెతికినను నేటి వరకు దొరికియుండలేదు. కావున సదరు ఒరిజినల్ దస్తావేజు ఎవరికైనను దొరికినయెడల నాకు గాని, నా క్లయింటుకు గాని అందజేసిన వారికి తగు పారితోషికము ఇవ్వబడును.

షెడ్యూలు: నరసరావుపేట రి.డి.చిలకలూరిపేట సబ్.డి.లో చేరిన చిలకలూరిపేట మున్సిపల్ లిమిట్స్‌లోని 6వ బ్లాక్‌లో మాకు సంపూర్ణాధి కారములు గల విక్రయాస్తి వివరం.పురుషోత్త పట్టణం గ్రామ డి.నెం.107రు, య.5-34ట్లు మింజుమలె చిలకలూరిపేట మున్సిపాలిటీ డోర్.నెం.6-512రు, 6-514రు గల ఖాళీ స్థలంకు హద్దులు. **తూర్పు:**డి.సత్యవతి పగైరాల స్థలం హద్దు, చ.మీ.30.78లు, **దక్షిణం:**గొట్టిపాటి ప్రసాదు మరియు కె.శ్రీనివాసరావు మరియు మున్సిపల్ బజారు హద్దు, చ.మీ.60.61లు, **పడమర:**కె. శ్రీనివాసరావు గారి స్థలం హద్దు, చ.మీ.31.69లు, **ఉత్తరం:** పావులూరి శ్యామ్‌ప్రసాద్ గారి స్థలం హద్దు చ.మీ.57.66లు. ఈ హద్దుల మధ్యగల చ.గ. 2154.01లకు సరియగు చ.మీ. 1809.36 ల స్థలములో చ.గ.30లకు సరియగు చ.మీ. 25.2ల్ల అవిర్భక్తపు అవిభాజ్యపు స్థలము.

యరసాని అజయ్ కుమార్, అడ్వకేట్,
గుంటూరు. సెల్ : 9490245603

బొల్లా 'డొల్ల' మాటలు మానుకోవాలి: జీవీ

విశాలాంధ్ర - వినుకొండ : బొల్లా అహంకారానికి, అసత్య ప్రచారాలకు నియోజకవర్గ ప్రజలు తగిన బుద్ధి చెప్పారని, బొల్లా 'డొల్ల' మాటలు మాను కోవాలని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు హెచ్చరించారు. టిట్కో ఇళ్ల వద్ద సబ్‌స్టేషన్ నిర్మాణా నికి శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. గత ఐదేళ్ల పాలనలో బొల్లా బ్రహ్మనాయుడు వ్యవహరించిన నియంత పోకడకి, అహంకారం, దౌర్జన్యాలు, దుర్మార్గాలు, అరాచక పాలనకు ప్రజలు చరమగీతం పాడి ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడించి తగిన విధంగా బుద్ధి చెప్పా రని అన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కొనసాగిస్తున్న పారదర్శకత పాలన, ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధిని చూసి వైసీపీ వెన్నులో వణుకు పుట్టిందని, నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమాన్ని చూసి బొల్లా బ్రహ్మనాయుడు భయపడుతూ ఉనికి కోసం ప్రభుత్వంపై, ప్రజా ప్రతినిధులపై అసత్య ప్రచారంతో నోరు పారేసు కుంటున్నాడని ఆగ్రహించారు. ఈ ఏడాది రైతులకు సరిపడా యూరియా, డిఏపి ఎరువులు సకాలంలో అందించి కూటమి ప్రభుత్వం సమర్థ వంతంగా పనిచేసి రైతుల మన్ననలు పొందిందన్నారు. రాజకీయంగా ఎదుర్కోలేక వ్యక్తిగతంగా నిరాధారణమైన ఆరోపణలు చేయడం దుర్మార్గమన్నారు. శివశక్తి బయోటెక్ కంపెనీ పై చేసిన ఆరోపణలను ఆయన తీవ్రంగా ఖండించారు. నీతి నిజాయితీకి శివశక్తి బయోటెక్ కంపెనీ మారుపేరని, నలుగురు సీఎంలతో బెస్ట్ ప్రొడక్షన్ అవార్డులను శివశక్తి బయోటెక్ అందుకున్న చరిత్ర ఉందని తెలిపారు. కంపెనీపై అసత్య ప్రచారాలు చేస్తే పరువు నష్టం దావా వేసి బొల్లా బ్రహ్మనాయుడు ని కోర్టుకు లాగుతానని హెచ్చరించారు. జిడిసిసిబి చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు మాట్లాడుతూ.. బొల్లా బ్రహ్మనాయుడు నిరాధారణమైన ఆరోపణలు, అసత్య ప్రచారాలు మానుకుని ప్రతిపక్ష పాత్ర పోషించాలని హితవు పలికారు. నియోజకవర్గంలో భూ కబ్జాలు చేసింది నీవేనని, నరసరావుపేటలో ఏబీఎం ఆస్తులు కాజేసింది, వినుకొండలో నీవు ఉంటున్న ఇల్లు గ్రామ కంఠంగా ఉందని ఇలా చెప్పుకుంటూ పోతే బ్రహ్మనాయుడు అవినీతి అక్రమాలు కో కొల్లలుగా ఉన్నాయని అన్నారు. ఈ సమావేశంలో జనసేన నాయకులు నాగ శ్రీను, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ దస్తగిరి షకీల, నిశ్శంకర శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

యార్డు చైర్మన్ లింగా బ్రహ్మయ్య బాధ్యతల స్వీకరణ

విశాలాంధ్ర-దుర్గి: డా.నందమూరి తారక రామారావు మిర్చియార్డు-దుర్గి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా లింగా బ్రహ్మయ్య సోమవారం బాధ్యతలు స్వీకరించారు. కూటమి ప్రభుత్వం కారంపూడి, దుర్గి, రెంటచింతల మండలాల పరిధిలో విస్తరించిన దుర్గి మార్కెట్ యార్డుకు చైర్మన్‌గా ముటుకూరుకు చెందిన లింగా బ్రహ్మయ్య, వైస్ చైర్మన్‌గా కారంపూడి మండలం, నరమాలపాడు చెందిన మునుగోటి సత్యనారాయణ తోపాటు 17 మందిని పాలకమండలి సభ్యులుగా నియమిస్తూ ఈనెల 12వ తేదీన ఉత్తర్వులు జారీ చేశారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డ్ పాలక వర్గం కొలువు తీరింది. సోమవారం యార్డ్ చైర్మన్, పాలకవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం యార్డ్ కార్యదర్శి సత్యనారాయణ రెడ్డి చైర్మన్‌గా లింగా బ్రహ్మయ్యతో రికార్డులో సంతకం చేయించారు. ఈసందర్భంగా పలువురు కూటమి నాయకులు ఆయనను శాలువాలు,పూలబొక్కెలు అందించి అభినందనలు తెలిపారు. అనంతరం చైర్మన్ బ్రహ్మయ్య మాట్లాడుతూ పదవీ రావడానికి సహకరించిన ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.యార్డ్ అభివృద్ధికీ కృషి చేస్తానని తెలిపారు. ఈకార్యక్రమంలో పల్నాడు జిల్లా అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ చిరుమామిళ్ళ మధుబాబు, ఎంపీపీ యేచూరి సునీత సాయి శంకర్, లింగా రమేష్, సర్పంచ్ దొండపాటి చెన్నయ్య, పులి హరి, తోటకూర శ్రీనువాసరావు, సొసైటీ చైర్మన్ కటకం రామారావు, దుర్గెంపూడి జానికీరామయ్య, గరికె రమేష్, కుర్రి శివారెడ్డి, కూనిశెట్టి వెంకటేశ్వర్లు, ఏడీఏ జగదీశ్వరరెడ్డి, ఏట అమీర్ రెడ్డి, బూసా రామాంజనేయులు, తక్కెళ్ళపాటి హనుమంతు, మాగులూరి నారయ్య, యేచూరి రవి, యేచూరి సీతారామయ్య, లింగా సాంబశివరావు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

గ్రామంలో చీరలు, పంచెలు పంపిణీ

విశాలాంధ్ర - వినుకొండ : జాలలపాలెం గ్రామంలో నూతన సంవత్సరం, సంక్రాంతి పండుగలను పురస్కరించుకొని ఆడపడుచులు, అన్నదమ్ములకు చీరలు, పంచలు పంపిణీ కార్యక్రమాన్ని వైసీపీ నాయకులు వంకాయలపాటి నాగేశ్వరావు, గొట్టం గోవిందరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా పార్టీ పిఏసి సభ్యులు, మాజీ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు హాజరై చీరెలు, పంచెలు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ. కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి అణగారిన వర్గాలు మరింత అణగారిన పోతున్నారని, వైసీపీ పాలనలో క్రింది స్థాయి నుండి అన్ని వర్గాల కుటుంబాలకు ప్రతినెల ఆర్థిక సహకారం ఇస్తూ వచ్చారన్నారు. నేడు ఆ సంక్షేమ పథకాలన్నీ కనుమరుగవుతున్నాయి అన్నారు. తొలుతగా వైయస్సార్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అమ్మిరెడ్డి అంజిరెడ్డి , రాష్ట్ర పంచాయతీరాజ్ కార్యదర్శి వెంకటరామిరెడ్డి, జడ్పిటిసి సురాబత్తిని రాజేశ్వరరావు, మండల కన్వీనర్ దండు చెన్నయ్య, బొల్లాపల్లి మండల కన్వీనర్ కాకర్ల నారాయణ రెడ్డి, ఈపూరు మండల కన్వీనర్ నాగేశ్వరరావు , నూజెండ్ల మండల ముప్పరాజు వెంకటేశ్వర్లు, రామ తులసి రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

జాతీయ అవార్డు అందుకున్న డాక్టర్ ధూళిపాళ్ళ

విశాలాంధ్ర - పిడుగురాళ్ల : ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జాతీయ స్థాయి ఉత్తమ శాఖ అధ్యక్షుడు అవార్డు 2024-25 ఏడాదికి ఐఎంఎ పిడుగురాళ్ల శాఖ అధ్యక్షుడు డాక్టర్ ధూళిపాళ్ళ భరత్ కుమార్ అందుకున్నారు. గుజరాత్ లోని అహ్మదాబాద్, షేలా, క్లబ్ 07లోని ఫోరమ్ కన్వెన్షన్‌లో ఈ నెల 27, 28 తేదీల్లో నిర్వహించిన ఐఎంఎ జాతీయ సదస్సులో అవార్డు ప్రదానం చేశారు. గుజరాత్ అసెంబ్లీ స్పీకర్ శంకర్ చౌదరి, రాజ్యసభ సభ్యులు మాయాన్కభాల్ నాయర్, ఐఎంఎ జాతీయ అధ్యక్షులు డాక్టర్ దిలీప్ బన్సాలి, జాతీయ కార్యదర్శి సర్బరి దత్, జాతీయ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన డాక్టర్ అనిల్ నాయక్ తదితరుల సమక్షంలో ఈ అవార్డు అందుకున్నారు.
రాష్ట్ర శాఖకు చెందిన ఐఎంఎ జాతీయ పూర్వ అధ్యక్షులు డాక్టర్ జి.సమరం, ఐఎంఎ జాతీయ సి.జి.పి. డీన్ డాక్టర్ వి.ఎస్ ప్రసాద్, రాష్ట్ర పూర్వ అధ్యక్షులు, డాక్టర్ ఎన్. కిషోర్, డాక్టర్ సి.హెచ్. శ్రీనివాసరాజు, డాక్టర్ జి. నంద కిషోర్, ఐఎం.ఎ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఎస్. బాలరాజు, ఎ.పీ మెడికల్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ డి. శ్రీహరి రావు, మాజీ కార్యదర్శి డాక్టర్ పి. ఫణీధర్ రావు, ఐఎంఎ గుంటూరు శాఖ అధ్యక్షులు డాక్టర్ టి. సేవ కుమార్, ఐఎంఎ వైజాగ్ కార్యదర్శి డాక్టర్ ఎంవి. మురళీమోహన్, డాక్టర్ వి. మహేష్ లతో పాటు వివిధ రాష్ట్రాల వైద్యులు పాల్గొన్నారు.

మల్లాది గ్రామంలో ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్

విశాలాంధ్ర- అమరావతి: ప్రజల వద్దకు ప్రవీణ్ కార్యక్రమంలో భాగంగా 25వ రోజు అమరావతి మండలం మల్లాది గ్రామంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ప్రజల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకుని సమస్య పరిష్కారమయ్యేలా అధికారులతో మాట్లాడారు. ప్రతి సమస్య పరిష్కరించే దిశగా అధికారులు పనిచేయాలని ఆదేశించారు. గ్రామంలోని 150 ఎకరాలు అసైన్డ్ భూమిగా చూపిస్తుందని సమస్య పరిష్కరించాలని ఎమ్మెల్యేని రైతులు కొరగా త్వరలోనే సమస్య పరిష్కరించేలా కృషి చేస్తామన్నారు అర్హులైన వారు పెన్షన్లకు నివేశ స్థలాలకు అర్జి చేసుకోవాలని ప్రజలకు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక తహశిల్దారు యం దానియెలు. ఉన్నతదికారులు. యం.పి.డి.ఓ. టి.పార్వతి, ప్రజాప్రతినిదులు తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన సేవలు రోటరీ క్లబ్‌తోనే సాధ్యం

విశాలాంధ్ర-విజయపురి సౌత్ : రోటరీ క్లబ్ ద్వారా పేదలకు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ జె.మురళి అన్నారు. సోమవారం విజయపురిసౌత్ లో రోటరీ క్లబ్ సభ్యులు సమావేశం నిర్వహించారు. రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ జె.మురళి మురళి మాట్లాడుతూ త్వరలో రోటరీ క్లబ్ ద్వారా పేదలకు కుట్టు మిషన్ లు,ఉచిత కంటి వైద్య పరీక్షలు వంటి సేవా కార్యక్రమాలను చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. పేదలకు సేవ చేయడమే రోటరీ క్లబ్ ధ్యేయం అన్నారు. ఈ కార్యక్రమంలో నాగార్జున సాగర్ రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ జ్ఞాన మనోహర్,సెక్రటరీ గంజి వెంకటేశ్వర్లు,ట్రెజరర్ హరనాథ్ బాబా,బొల్లా వెంకటేశ్వర్లు,బొబ్బిలి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

రైల్వే పనులు వేగవంతం చేయాలి

విశాలాంధ్ర-పెదకూరపాడు: జరుగుతున్న రైల్వే పనులు వేగవంతం చేయాలని, పెదకూరపాడు లో పల్నాడు ఎక్స్ప్రెస్ కు హాల్ టికెట్ కల్పించాలని నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీ కృష్ణ దేవరాయలు, దక్షిణ మధ్య రైల్వే బోర్డు సభ్యురాలు కొంకా రాధ కోరారు. సోమవారం గుంటూరులోని దక్షిణ మధ్య రైల్వే డివిజనల్ కార్యాలయంలో రైల్వే ఉన్నతాధికారులతో వారు సమావేశమయ్యారు. ఈ సమావేశంలో డివిజనల్ రైల్వే మేనేజర్ సుధేశ్న , అదనపు డివిజనల్ రైల్వే మేనేజర్ రమేష్ మరియు ఇతర రైల్వే అధికారులు పాల్గొన్నారు. పల్నాడు పార్లమెంటరీ నియోజకవర్గానికి సంబంధించిన రైల్వే అభివృద్ధి పనుల పురోగతిపై ఈ సమావేశంలో విస్తృతంగా చర్చ జరిగింది. ముఖ్యంగా పిడుగురాళ్ల, వినుకొండ, సావల్యాపురం, సత్తెనపల్లి, పెదకూరపాడు వంటి స్టేషన్లలో కొనసాగుతున్న మరియు పెండింగ్‌లో ఉన్న మౌలిక వసతుల అభివృద్ధి పనులపై ఎంపీ అధికారుల నుండి వివరాలు తెలుసుకున్నారు. పనుల్లో జరుగుతున్న ఆలస్యాలకు గల కారణాలను అడిగి తెలుసుకొని, ప్రయాణికుల సౌకర్యార్థం పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు ఈ సందర్భంగా రైల్వే అధికారులు అన్ని పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయడంతో పాటు ప్రయాణికుల సౌకర్యాలు మెరుగుపరిచే దిశగా అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పల్నాడు ప్రాంత సమగ్ర అభివృద్ధి కోసం ప్రజాప్రతినిధులు మరియు రైల్వే శాఖ మధ్య సమన్వయం కొనసాగుతుందని ఈ సమావేశంలో స్పష్టం చేశారు.

విద్యుత్తు లోడు క్రమబద్దీకరణ సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-పెదకూరపాడు: గృహ విద్యుత్తు వినియోగదారులు తాము వాడుకుంటున్న అదనపు లోడు క్రమబద్దీకరణకు ఏపీ విద్యుత్తు నియంత్రణ మండలి ఇస్తున్న 50 శాతం రాయితీ గడువు డిసెంబర్ 31 లోగా రుసుము చెల్లించి ప్రభుత్వం ఇస్తున్న సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలనిపెదకూరపాడు మండల విద్యుత్ శాఖ అధికారి రామకృష్ణ అన్నారు.. కొత్తగా కనెక్షన్ తీసుకునేటప్పుడు ఇంట్లోని ఉపకరణాల లోడ్ లెక్కించి సెక్యూరిటీ డిపాజిట్ కింద 1 కిలోవాట్ లోడ్ కనెక్షన్ తీసుకుంటే సెక్యూరిటీ డిపాజిట్ రూ.200, డెవలప్మెంట్ ఛార్జీ రూ.2 వేలు, దరఖాస్తుకు రూ.200, మొత్తం రూ.2,400 చెల్లించాల్సి ఉంటుందని అదే 2 కిలోవాట్ల లోడ్కు రూ.4,600 కట్టాలి. చాలా మంది కనెక్షన్ తీసుకున్నాక ఏసీలు, హీటర్లు బిగించుకోవటంవల్ల ఫలితంగా లోడ్ రెట్టింపు అవుతుందన్నారు.. ఆ ప్రభావం ట్రాన్సాఫార్మర్‌పై పడి ఫ్యూజులు పోతుంటాయి కాబట్టి అక్కడ మరో ట్రాన్సాఫ్మర్‌కు ఏర్పాటుకు అదనపు లోడ్ రుసుం వసూలు చేస్తారు.

టిడ్కో ఇళ్ల సబ్ స్టేషన్ ఏర్పాటుకు శంకుస్థాపన

విశాలాంధ్ర - వినుకొండ : పట్టణంలోని టిడ్కో గృహాల వద్ద రూ. 2.85 కోట్ల వ్యయంతో నిర్మించనున్న 33/11 కేవీ సబ్ స్టేషన్కు ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జీవి మాట్లాడుతూ.. కొత్త సబ్-స్టేషన్ అందుబాటులోకి రావడం వల్ల టిడ్కో ఇళ్ల విద్యుత్ సౌకర్యం, పరిసర ప్రాంతాల్లో లో-వోల్టేజ్ సమస్యలు తొలగి, నిరంతర విద్యుత్ సరఫరా జరుగుతుందని తెలిపారు. టిడ్కో నివాసితుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ, ఇక్కడే ఒక ఆసుపత్రిని నిర్మించనున్నట్లు వెల్లడించారు. పిల్లల చదువుల కోసం సుదూర ప్రాంతాలకు వెళ్లకుండా, కాలనీ సమీపంలోనే అత్యాధునిక వసతులతో కూడిన పాఠశాల, అంగన్వాడీ కేంద్రం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జున రావు, జనసేన నాయకులు నిశ్శంకర శ్రీనివాసరావు, కొణిదల నాగ శీను, పీవీ సురేష్ బాబు, చైర్ పర్సన్ డాక్టర్ దస్తగిరి షకీలా, కర్నాటి వెంకటరెడ్డి, ముత్తినేని కొండలు, విద్యుత్ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

దేవస్థానం అభివృద్ధి కమిటీ ప్రమాణస్వీకారం



విశాలాంధ్ర - వినుకొండ :శ్రీ గంగా పార్వతి సమేత, శ్రీ రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానం అభివృద్ధి కమిటీ ప్రమాణ స్వీకారం సోమవారం పట్టణంలోని బోసుబొమ్మ సెంటర్‌లోని శ్రీ వాసవి కల్యాణ మండపం నందు కన్నుల పండుగగా జరిగింది. ముఖ్య అతిధిగా విచ్చేసిన చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, ఆత్మీయ అతిధులుగా జి. డి. సి. సి బ్యాంకు ఛైర్మన్ మక్కెన మల్లిఖార్జునరావు పాల్గొన్నారు. ముందుగా జీవీ అభివృద్ధి కమిటీ ఛైర్మన్‌గా అచ్యుత కోటేశ్వరరావు, సెక్రటరీ భవనాసి శివ రమేష్ బాబు, ట్రెజరర్ పొత్తూరి రవీంద్ర కుమార్, ఉపాధ్యక్షులు, సహాయ కార్యదర్సులు, కార్యవర్గ సభ్యులు చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఆయన మాట్లాడుతూ కొండమీద రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానం పునర్నిర్మాణం కోసం కమిటీ సభ్యులు అందరూ కూడా సమిష్టిగా పనిచేసి త్వరగా దేవాలయ నిర్మాణాన్ని పూర్తి చేయాలని కోరారు. దేవాలయ అభివృద్ధి నిర్మాణం నిమిత్తం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని కలిసి రూ.4 కోట్ల నిధులు ఇప్పించారని, ఘాట్ రోడ్ నిర్మాణానికి కూడా రూ.4 కోట్ల రూపాయలు నిధులను తీసుకురావడం జరిగిందన్నారు. కమిటీ చైర్మన్ కోటేశ్వరరావు మాట్లాడుతూ.. తన మీద నమ్మకంతో ఎంతో ముఖ్యమైన గొప్ప దేవస్థానం యొక్క ఆలయ నిర్మాణం బాధ్యతను తనపై ఉంచినందుకు అలాంటి కార్యక్రమంలో భాగస్వామ్యం చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మక్కెన మల్లికార్జున రావు మాట్లాడుతూ అసలు కొండమీదకి రోడ్డు వేయాలని సంకల్పం చేసి ఒక కమిటీ వేసుకొని కార్యక్రమాన్ని ప్రారంభించిన కమిటీ వారికి ముందుగా అభినందనలు తెలిపారు. నూతన కమిటీ కూడా చక్కగా వారి బాధ్యతలను నిర్వహించి దేవాలయ నిర్మాణం త్వరగా పూర్తయ్యే విధంగా పనిచేయాలని సూచించారు. అనంతరం జీవీ, మక్కెనలను ఘనంగా సన్మానించి ,మెమొంటోలు అందజేశారు. జనసేన నాయకులు కొంజేటి నాగ శ్రీను రాయల్, నిశ్శంకర శ్రీనివాసరావు మున్సిపల్ చైర్ పర్సన్ షేక్ షకీల దస్తగిరి, బిజెపి నాయకులు, నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు, ఆర్యవైశ్య సంఘ నాయకులు, ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన కమిటీ కి అభినందనలు తెలిపారు.

బేస్‌బాల్‌లో ధనలక్ష్మి వ్యాయామ కళాశాల విద్యార్థి ప్రతిభ

విశాలాంధ్ర-ఈపూరు: నేటి సవా ళ్లతో కూడిన అధ్యయన పాఠ్యాం శాలతో విద్యార్థులు ఒత్తిడికి గురి కావడం సర్వసాధారణమని, చదు వు క్రీడల మధ్య సమతుల్యతను కాపాడుకోవడం ద్వారా, విద్యా ర్థులు తమ ఒత్తిడి స్థాయిలను తగ్గించుకోవచ్చని ధనలక్ష్మి వ్యాయామ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చుండు వెంకటరావు అన్నారు. మండలంలోని ముప్పాళ్ళ ధనలక్ష్మి వ్యాయామ కళాశాలలో ప్రథమ సంవత్సరం బిపిఈడి విద్యను అభ్యసిస్తున్న ఎస్.రాము ఈనెల 27,28తేదీల్లో చౌడవరం చిప్స్ కళాశాల ఆధ్వర్యంలో జరిగిన ప్రిన్సిపాల్ పోటీలలో పాల్గొని ఆచార్య నాగార్జున యూనివర్సిటీ జట్టుకు ఎంపికయ్యాడు. ఇతను జనవరిలో మహారాష్ట్రలోని సావిత్రిబాయి పూలే యూనివర్సిటీ నందు జరిగే ఆల్ ఇండియా బేస్‌బాల్ పోటీలలో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చుండు వెంకటరావు సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయని అన్నారు. అనంతరం రాముని కళాశాల చైర్మన్ మేదరమెట్ల రామ శేషగిరిరావు, డైరెక్టర్ దరువూరి శ్రావ్య అధ్యాపకులు ఆర్ బలరాం నాయక్, సిహెచ్ అరవింద్, ఎం దాసు, ఏ సాయి తదితరులు అభినందించారు.

తహశీల్దార్ వరకుమార్ బాధ్యతలు

విశాలాంధ్ర-దుర్గి: తహశీల్దార్‌గా డి.వరకుమార్ సోమవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు పనిచేసిన కరుణ కుమార్ గుంటూరు కలెక్టరేట్‌కు వెళ్లారు. దీంతో పల్నాడు కలెక్టరేట్‌లో పని చేస్తున్న వరకుమార్ దుర్గి తహశీల్దార్‌గా వచ్చారు. కార్యాలయ సిబ్బంది, వీఆర్వోలు, సర్వే అసిస్టెంట్లు, వీఆర్ఏలు కలిసి పూలమాలలు, శాలువాతో సన్మానించి, అభినందనలు తెలిపారు. అనంతరం ఆయన సిబ్బందితో సమావేశమై రెవిన్యూ సమస్యలపై చర్చించారు. ఈకార్యక్రమంలో ఆర్ఐ యోబు, సీనియర్ అసిస్టెంట్ ఎన్.శ్రీనివాసరావు, జూనియర్ అసిస్టెంట్ మల్లిఖార్జునరావు, వీఆర్వోలు, సర్వే అసిస్టెంట్లు, వీఆర్ఏలు పాల్గొన్నారు.

తెలుగు రాష్ట్రాల స్థాయిలో క్రికెట్ టోర్నమెంట్

విశాలాంధ్ర - దాచేపల్లి : నూతన సంవత్సరంతో పాటు సంక్రాంతి పండగ నేపథ్యంలో రెండు తెలుగు రాష్ట్రాల స్థాయిలో జనవరి 5 నుంచి దాచేపల్లిలో మెగా టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. నాలుగో తేదీ లోపు టీములు ఇవ్వాలి. బహుమతుల్లో ప్రథమ స్థానానికి రూ.20వేలు, ద్వితీయం రూ.15 వేలు, తృతీయం రూ.10 వేల చొప్పున ఇవ్వనున్నారు. పూర్తి వివరాలకు 8688299306, 7013536237, 9642211788 నంబర్లకు ఫోన్ చేయాలని కోరారు.

శ్రీవారి సేవకు వెళ్లిన దాచేపల్లి మహిళలు

విశాలాంధ్ర - దాచేపల్లి : తిరుమల తిరుపతి దేవస్థానంలోని శ్రీవెంకటేశ్వరస్వామికి సేవ చేసేందుకు దాచేపల్లి నుంచి 20మంది మహిళలు తాజాగా శ్రీవారి సన్నిధికి వెళ్లారు. వారంతా 15 రోజుల పాటు అక్కడే ఉండి స్వామి సన్నిధిలో సేవ చేసి తిరిగొస్తారు. అదేవిధంగా వైకుంఠ ఏకాదశిలో భాగంగా మంగళవారం ఉదయం దాచేపల్లిలోని శ్రీరంగనాయకస్వామి ఆలయంలో ఉత్తర ద్వారం నుంచి స్వామి వారి దర్శనానికి ఏర్పాట్లు చేశారు. ఈ నేపథ్యంలో సోమవారం నాడు భక్తులు, మహిళలు ప్రధాన వీధుల్లో నగర సంకీర్తన చేశారు.

నేడు మున్సిపల్ సమావేశం

విశాలాంధ్ర-చిలకలూరిపేట: పురపాలక సంఘ అత్యవసర సమావేశం మైలవరపు గుండయ్య కౌన్సిల్ హాలులో మంగళవారం నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని తెలిపారు. ఉదయం 11 గంటలకు ప్రారంభమయ్యే సమావేశంలో అన్ని శాఖల అధికారులు, మున్సిపల్ కౌన్సిలర్లు హాజరుకావాలని కోరారు.

కోమటినేనివారిపాలెంలో వృద్ధాశ్రమం ప్రారంభం

విశాలాంధ్ర-చిలకలూరిపేట: మండలంలోని కోమటినేనివారి పాలెం గ్రామంలో భవాని స్కూల్ పాత ప్రాంగణంలో సోమవారం వికాస్ ఇండియా కేర్ హెూమ్‌ను ప్రారంభించారు. బెంగళూరుకు చెందిన సిస్టర్స్ సిస్టర్ లవీన, సిస్టర్ జ్యోతి ల సారథ్యంలో నిర్వహించే ఈ వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్ని రకాలుగా ఉచిత వసతి, భోజన సదుపాయం, వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. వీటితో పాటు మరిన్ని సదుపాయాలు ఈ వృద్ధాశ్రమంలో ఏర్పాటు చేయనున్నారని వెల్లడించారు. వృద్ధాశ్రమాన్ని ఫాదర్ రాజేష్, ఫాదర్ జోజయ్య లు ప్రారంభించగా, ఇర్లపాడు గ్రామ నాయకులు మంగు ఏడుకొండలు, రంగనాథుల నాగేశ్వరరావు, కుల్లి సూర్యవర్ధన రావు, కుల్లి యేసుబాబు, కొప్పుల నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

మాగంటి శ్రీనివాసరావు మృతి

విశాలాంధ్ర-క్రోసూరు: గ్రామానికి చెందిన మాగంటి అంకంరాయుడు కుమారుడు మాగంటి శ్రీనివాసరావు(25) గుండెపోటుతో మృతి చెందాడు. ఇతను టిడిపిలో చురుకుగా పాల్గొనేవాడు. శ్రీనివాసరావు మరణ వార్త తెలిసిన ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ మృతుడి తల్లిదండ్రులను ఫోన్లో పరామర్శించారు. తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. టిడిపి సీనియర్ నాయకులు కాండ్రు కాశయ్య, అనుమల వెంకటరామిరెడ్డి, నల్లగాల కోటి మన్ను శ్రీనివాసరావు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ దుద్దుల యోహాన్, చిలకా రవి, మన్నెం చంటి, హుస్సేన్ తదితరులు భౌతికకాయాన్ని సందర్శించి సంతాపం తెలిపారు.

పట్టుదలకు అడ్డురాని పెళ్లి.. సీఏ పూర్తి

విశాలాంధ్ర - దాచేపల్లి : గామాలపాడుకు చెందిన భార్గవికి గతేదాది పెళ్లి అయినప్పటికీ పట్టుదలగా చదువుతూ తాజాగా సీఏ పూర్తి చేసింది. జంగా నాగ సైదులు భార్య భార్గవి గుంటూరు కళాశాలలో నాలుగేళ్ళ చార్టెడ్ అకౌంట్ కోర్సును పూర్తి చేసి ఆ కళాశాల స్థాయిలో ప్రథమ స్థానం సాధించింది. దాంతో సోమవారం ఆ కళాశాల ఆధ్వర్యంలో హైదరాబాద్ లో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో యూనివర్శిటీ ద్వారా ఇచ్చిన సర్టిఫికెట్లను ఆమె అందుకున్నారు. స్థానిక మాజీ సర్పంచి సంకురాత్రి వీరయ్య తదితరులు ఉన్నారు. ఈ నేపథ్యంలో భార్గవిని గ్రామ ప్రజలు అభినందించారు.

రీ సర్వే విజయవంతం చేయాలి

విశాలాంధ్ర - దాచేపల్లి : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రీ సర్వేను విజయవంతం చేయాలని తహశీల్దారు గోగసాని శ్రీనివసయాదవ్ రైతులను కోరారు. తొలి విడత భట్రుపాలెం, రామాపురం, పెదగార్లపాడులో రీ సర్వే చేయనున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగానే సోమవారం భట్రుపాలెంలో గ్రామ సభ నిర్వహించి ప్రదర్శన చేశారు. అదేవిధంగా దాచేపల్లి రెవెన్యూ కార్యాలయంలో వీఆర్వోలతో తొలుత సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీటీ బ్రహ్మయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

పల్నాడు జిల్లా కార్యదర్శిగా ఏడోసారి ఎన్నిక

విశాలాంధ్ర - దాచేపల్లి : నగర పంచాయతీ పరిధిలోని ఇరికేపల్లి పాఠశాల ఉపాధ్యాయుడు వట్టెపు నాగేశ్వరరావు యూటీఎఫ్ పల్నాడు జిల్లా కార్యదర్శిగా ఏడోసారి ఎన్నికయ్యారు. వినుకొండలో జిల్లా కమిటీ ఎన్నిక ప్రక్రియను తాజాగా పూర్తి చేశారు. దీనిలో భాగంగానే నాగేశ్వరరావుకు పదవి మరోసారి వరించింది.

పారామెడికల్ విద్యార్థులు వైద్యాన్ని సేవాభావంతో చూడాలి

- ఆంధ్రప్రదేశ్ స్టేట్ అలైడ్ హెల్త్ కేర్ ప్రొఫెషనల్ కౌన్సిల్ సెక్రటరీ బి సుమలై

విశాలాంధ్ర - విజయవాడ ఎడ్యుకేషన్ : సూర్యారావు పేటలోని డాక్టర్ ఎం జె నాయుడు హాస్పటల్లో డాక్టర్ ఎం జె నాయుడు ఇన్స్టిట్యూట్ ఆఫ్ అలైడ్ అండ్ హెల్త్ కేర్ సైన్సెస్ లో రెండు సంవత్సరాల పారామెడికల్ కోర్స్ పూర్తిచేసిన విద్యార్థులకు సర్టిఫికెట్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికిఆంధ్రప్రదేశ్ స్టేట్ అలైడ్ హెల్త్ కేర్ ప్రొఫెషనల్ కౌన్సిల్ సెక్రటరీ బి సుమలై ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థులకు సర్టిఫికెట్లను పంపిణీ చేశారు అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రతి హాస్పటల్లో పారామెడికల్ ఎంతో అత్యవసరమని తెలిపారు. ఒక రోగికి సంబంధించిన పూర్తి వివరాలను వైద్యుడికి వివరించి వైద్యం అందించడంలో పారామెడికల్ పాత్ర ఎంతో కీలకమని ఆమె సూచించారు. పారామెడికల్ విద్యార్థులు సేవాభావంతో పనిచేయాలని తెలిపారు. హాస్పటల్ కు వచ్చే రోగుల పట్ల బాధ్యతగా ఉండాలన్నారు. పారామెడికల్ లో కూడా సప్లమెంటరీ పరీక్షలు నిర్వహిస్తున్నామని పరీక్షలలో ఫెయిల్ అయిన విద్యార్థులకు మరల సప్లమెంటరీ పరీక్షలు నిర్వహించడం ద్వారా కోర్సును సకాలంలో పూర్తి చేయడం జరుగుతుందన్నారు.

అనంతరం డాక్టర్ ఎం జె నాయుడు ఇన్స్టిట్యూట్ ఆఫ్ అలైడ్ అండ్ హెల్త్ కేర్ సైన్సెస్ ప్రిన్సిపల్ డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ హాస్పటల్ నిర్వహణకు పారామెడికల్ కీలకమని వారికి అన్ని అంశాలలో తగిన తర్ఫీదు ఇచ్చేందుకు రెండేళ్ల పారామెడికల్ కోర్సు ప్రారంభించినట్లు తెలిపారు. మొదటి బ్యాచ్ లో 20 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించాలని వారికి సర్టిఫికెట్లు కూడా పంపిణీ చేయడం జరిగిందన్నారు.

అనంతరం హాస్పటల్ చైర్మన్ డాక్టర్ ఎంజే నాయుడు, హాస్పటల్ మేనేజింగ్ డైరెక్టర్ మాధవి మాట్లాడుతూ డిప్లమా ఇన్ ల్యాబ్ టెక్నాలజీ ,డిప్లమా ఇన్ ఇమేజింగ్ టెక్నాలజీ, డిప్లమా ఇన్ రేడియో గ్రాఫిక్ టెక్నీషియన్, డిప్లమా ఇన్ కార్డియాలజీ టెక్నీషియన్, డిప్లమా ఇన్ అనస్థీషియా టెక్నాలజీ ,డిప్లమా ఇన్ సై రిలైజేషన్ టెక్నాలజీ కోర్సుల ద్వారా విద్యార్థులకు శిక్షణ ఇచ్చి వారిని ప్రతిభావంతులైన టెక్నీషియన్స్ గా తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు.

గుడ్లవల్లేరు ఫార్మసీలో జాతీయ సదస్సు

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: పిడోమిక్స్ వినూత్న పరిశోధనలు అంశంపై వి.వి.ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ గుడ్లవల్లేరులోని ఫార్మాస్యూటికల్ అనాలిసిస్ విభాగం ఆధ్వర్యంలో సోమవారం జాతీయ సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రధాన అతిథిగా మిచిగన్ వేన్ స్టేట్ యూనివర్సిటీ రిసెర్చ్ సైంటిస్ డాక్టర్ పి.గోవిందయ్య హాజరయ్యారు. సాంకేతికత ద్వారా ఫ్యాటీ యాసిడ్ ప్రొఫైలింగ్‌లో జరుగుతున్న వినూత్న పరిశోధనలు అనే అంశంపై విలువైన ఉపన్యాసం అందించారు. లిపిడోమిక్స్ రంగంలో ఈ ఆధునిక విశ్లేషణ పద్ధతుల ప్రాముఖ్యతను, ఔషధ పరిశోధన, ఆరోగ్య శాస్త్రాల్లో వాటి వినియోగాన్ని వివరించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ. లక్ష్మణరావు అధ్యక్షత వహించారు. డాక్టర్ గోవిందయ్యను ఘనంగా సత్కరించి, మోమెంటో అందజేశారు. జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిలో ఆయన చేసిన పరిశోధనా సేవలను ప్రశంసించారు. ఈ కార్యక్రమ కోఆర్డినేటర్ డి.లావణ్యతో పాటు కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ది సిటిజన్ కో ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ 44వ శాఖ ప్రారంభం

- ఎం.డి. ఎం నరేంద్ర కుమార్ ది సిటిజన్ కో ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

విశాలాంధ్ర-విజయవాడ ఎడ్యుకేషన్ : అనుభజ్ఞులైన డైరెక్టర్ల సారథ్యంలో ది సిటిజన్ కోఆపరేటివ్ సొసైటీ 5 వేల కోట్ల రుపాయల టర్నోవర్ సాధించిదని ది సిటిజన్ కోఆపరటివ్ సొసైటి లిమిటెడ్ ఎం.డి.ఎం నరేంద్ర కుమార్ తెలిపారు. సోమవారం బల్లేం వారి వీధిలో జరిగిన ఈకార్యక్రమాన్ని ముఖ్య అతిథి మానం అంజనేయులు మాజి ఎమ్మెల్యే మాజీ ఛైర్మన్ ఎమిరెట్స్.విశాఖపట్నం కో ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ దిసిటిజన్ కో ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్ 44వ శాఖను ప్రారంభించారు.ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ 1997లో ప్రారంభించబడి మల్టీ స్టేట్ కో ఆపరేటివ్ సొసైటీగా దేశంలోనే రెండవ స్థానం సాధించిందని తెలిపారు.రాబోయే రోజుల్లో మరో రెండు బ్రాంచిలను ప్రారంబిస్తున్నట్లు తెలిపారు.ఓక లక్షా పది వేలమంది నంబర్లు తో 2వేల ఐదు వందల కోట్ల రుపాయల డిపాజిట్లు ఉన్నాయన్నారు.గత సంవత్సరం 100 కోట్ల రుపాయల ప్రాఫిట్ వచ్చిందని తెలిపారు.ఎస్.బి డిపాజిట్ పై అత్యధిక వడ్డి6.5శాతం రోజువారి నిలవలపై ఉంటుందన్నారు.ఎఫ్.డిలపై మంత్లి ఇంట్రస్ట్,అక్షయ డిపాజిట్లు, రికరింగ్ డిపాజిట్లు ఉంటాయని మార్ట్ గేజ్ లోన్స్,బంగారంపై రుణ సౌకర్యం ఉంటుందని అన్నారు.ఇన్వెస్ట్ మెంట్లు 600 కోట్లు ,గోల్డ్ లోన్స్ 14వందల కోట్ల రుపాయలు ఉంటుందని అన్నారు.ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలని కోరారు. అనంతరం ముఖ్య అతిథిలు ఎ.రవిచంద్ర.ఐపిస్.సిపిఒర్ బి.రామబ్రహ్మం.రిటైర్డ్ ఆంధ్ర బ్యాంకు జనరల్ మేనేజర్ లు మాట్లాడుతూ సహకార రంగ స్పూర్తిని కోనసాగిస్తు బ్యాంకు అభివృద్ధిలోకి తీసుకెళతామని అన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ పిఆర్ విపిఎస్ రాజు,వెంకట సుబ్బయ్య సలహదారు,ఆటోనగర్ బ్రాంచ్ మేనజర్ చావా స్రవంతి,బ్యాంక్ డైరెక్టర్లు,బ్యాంకు సిబ్బంది తదితరులుపాల్గొన్నారు

జాతీయ స్థాయిలో బంగారు పతకాలను సాధించిన విజయవాడ బాలికలు

విశాలాంధ్ర-విజయవాడ స్పోర్ట్స్: విజయవాడకు చెందిన ఎర్రంశెట్టి సిస్టర్స్ జాతీయ స్థాయిలో ట్వెల్త్ క్యాటగిరీలో ఎర్రం శెట్టి జశ్విత గోల్డ్ మెడల్ 13 అబో క్యాట గిరీలో ఎర్రంశెట్టి శృతి బంగారు పథకాలు సాధించారు. ఆదివారం ఇంటర్నేషనల్ టైక్వాండ ఫెడరేషన్ యునియన్ ఆధ్వర్యంలో పటమట ఇండోర్ స్టేడియంలో జరిగిన 40వ జాతీయ స్థాయి టైక్వండో పోటీలను నిర్వహించారు. బహుమతుల ప్రదానోత్సవానికి విజయవాడ మెట్రోపాలిటన్ సెసెన్స్ జడ్జి ముఖ్య అతిథిగా పాల్గొని విజేతలకు బహుమతులు అందించారు.ఆనంతరం ఎర్రంశెట్టి జశ్వితను,ఎర్రంశెట్టి శృతిలను అభినందించారు. ఎర్రశెట్టి సిస్టర్స్ తండ్రి ఎర్రం శెట్టి కుమార్ రాజా న్యాయవాదిగా విజయవాడలో కోనసాగుతున్నారు.పోర్ట్ గాని బ్లాక్ బెల్ట్ సాధించిన కుమార్ రాజా సైతం జాతియ స్థాయిలో 7సార్లు బంగారు పతకాలు సాధించడం విశేషం.ఈ కార్యక్రమంలో ఇండియా గ్రాండ్ మాస్టర్ బీవీ రమణయ్య, తమిళనాడు ఇన్స్పెక్టర్ బి బాలమురళి తదితరులు పాల్గొన్నారు.

ఎన్సీపీ పార్టీ అధ్యక్షుడికి సత్కారం

విశాలాంధ్ర - గుడివాడ : ఎన్సిపి పార్టీ తెలగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్డిఏ కూటమి సభ్యులు మద్దిశెట్టి సామ్యేల్‌ను బిజెపి స్థానిక నాయకులు ఘనంగా సత్కరించారు. సోమవారం స్థానిక మచిలీపట్నం రోడ్డులోని టిడ్కో కాలనీ వద్ద మద్దిశెటి సామ్యేల్‌ను బిజెపి కార్యకర్యకర్తలు పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా పార్టీ వ్యవస్థపకులు సామ్యేల్ మాట్లాడుతూ మచిలీపట్నంలోని ఉషా క్లినిక్ ఆసుపత్రికి కార్యక్రమలో పాల్గొనేందుకు వెళ్ళుతున్న తనను అభిమానులు సత్కరించి స్వాగతం పాలకడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎసీ మెర్చ అధ్యక్షుడు దొండపాటి శివాజీ, తదితరలు, పాల్గొన్నారు.

ఎస్టీ కాలనీలో తాగునీటికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర మచిలీపట్నం టౌన్ : పెడన నియోజవర్గం గూడూరు మండలం మల్లవోలు గ్రామంలో ఎస్టీలకు చెందిన కుటుంబాలకు త్రాగునీరు లేక తీవ్ర ఇబ్బంది. పడుతున్న దృశ్యాన్ని గమనించిన మల్లవోలు పూర్వ విద్యార్థి నల్లగుల్ల దుర్గాప్రసాద్ సుమారు 30 వేల రూపాయల ఆర్థిక సహాయంతో గ్రామంలో త్రాగునీటి పైపులైన్ ఏర్పాటు చేయించారు. అంతర్జాతీయ మానవహక్కుల కౌన్సిల్ యూత్ ప్రెసిడెంట్ పడవల మోహన్ త్రినాథ్ పైపులైన్‌ను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూగ్రామ ప్రజల సమస్యలను స్వయంగా గుర్తించి సేవా కార్యక్రమం చేపట్టిన నల్లగుల్ల దుర్గాప్రసాద్ కి కృతజ్ఞతలు తెలిపారు. త్రాగునీటి సమస్యలతో ఇబ్బంది పడుతున్న ఎస్టీ కుటుంబాలకు ఇది ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని, భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగించాలని ఆకాంక్షించారు. అలాగే ప్రభుత్వ యంత్రాంగం శాశ్వత పరిష్కారం కోసం మరింత చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, స్థానిక నాయకులు, అంతర్జాతీయ మానవహక్కుల కౌన్సిల్ సభ్యులు, యువకులు పాల్గొన్నారు.

పేదలకు దుప్పట్లు, రగ్గుల పంపిణీ

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: స్థానిక గుడ్లవల్లేరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జిల్లా లయన్స్ సలహాదారు కొసరాజు బాపయ్య చౌదరి, విజయ దంపతుల మనవరాలు కొసరాజు ఆద్య పుట్టినరోజు సందరరేగా చలి కాలాన్ని పురస్కరించుకుని సోమవారం వందలాది మంది పేదలకు దుప్పట్లు, రగ్గులను పంపిణీ చేశారు. పేదలకు దుప్పట్లు, విద్యార్థులకు రగ్గులను అందించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పొట్లూరి రవి, జిల్లా లయన్స్ మాజీ గవర్నర్ వైపీసీ ప్రసాద్, లయన్స్ అధ్యక్షుడు పెరుమాళ్లు, లయన్స్ ప్రతినిధులు పోలవరపు వెంకట్రావు, పరంధామయ్య తదితరులు పాల్గొన్నారు.

చల్లపల్లిలో రెవెన్యూ క్లినిక్

విశాలాంధ్ర-చల్లపల్లి : ప్రభుత్వం భూసంబంధిత సమస్యల పరిష్కారం కోరుతూ సోమవారం చల్లపల్లి తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ క్లినిక్ నిర్వహించారు. తహసీల్దార్ డి.వనజాక్షి ప్రజల నుంచీ అర్జీలు స్వీకరించగా, ఆరు అర్జీలు వచ్చాయి. రీసర్వేలో తప్పులు సరిచేయాలని నలుగురు, సీలింగ్ భూమికి పట్టాదారు పాసుపుస్తకం ఇవ్వాలని ఒకరు, ఎక్స్ సర్వీస్మెన్ కుటుంబసభ్యులు మరో అర్జీ సమర్పించారు. ఈ కార్యక్రమంలో డీటీ శ్రీలత, రీ సర్వే డీటీ నీలిమ, ఆర్ఎ ఘంటసాల కృష?మోహన్ తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ సమస్యల సత్వర పరిష్కారానికే రెవెన్యూ క్లినిక్

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: రెవిన్యూ సమస్యల సత్వర పరిష్కారము నిమిత్తం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రెవిన్యూ క్లినిక్ (ప్రజా సమస్యల పరిష్కార వేదిక) అను నూతన కార్యక్రమము మండల కేంద్రమైన గుడ్లవల్లేరు స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా రెవిన్యూ, సర్వే మరియు భూ రికార్డుల శాఖకు సంబంధించిన అన్ని రకముల సమస్యలు సత్వర పరిష్కారము కొరకు కార్యాలయము నందు దరఖాస్తు పరిశీలన, సలహా మరియు సూచనల విభాగము, 22 సమస్యలు మరియు భూ సేకరణ సంబంధిత సమస్యలు, ఆర్ ఓ ఆర్. పట్టాదారు పాసు పుస్తకముల సమస్యలు మరియు సుమోటో అడంగల్ కరెక్షన్ సమస్యలు, 8.సర్వే, విస్తీర?ం తేడా మరియు జాయింట్ ఎల్ పి ఎం సంభందిత సమస్యలు, రెవిన్యూ సమస్యలు ఇలా 5 కౌంటర్ లను ఏర్పాటు చేసారు. రెవిన్యూ క్లినిక్ (ప్రజా సమస్యల పరిష్కార వేదిక) కార్యక్రమము నందు మండలములోని అన్ని గ్రామాలకు సంభందించి గ్రామ రెవిన్యూ అధికారులు మరియు గ్రామ సర్వేయర్ లు సదరు గ్రామ రికార్డులు తో పాటుగా హాజరు అయ్యి ప్రజల నుండి వచ్చు అర్జీలు పరిష్కార నిమిత్తం సహాయపడినారు. ఈ సందరరేగా గుడ్లవల్లేరు తహసీల్దార్ బి. లోకరాజు మాట్లాడుతూ మండలములోని అన్ని గ్రామాల ప్రజలు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారు నూతనముగా చేపట్టిన రెవిన్యూ క్లినిక్ (ప్రజా సమస్యల పరిష్కార వేదిక) అను కార్యక్రమమును (ప్రతి సోమవారం) సద్వినియోగము చేసుకొని రెవిన్యూ అండ్ సర్వే మరియు భూ రికార్డుల శాఖకు సంబంధించిన సమస్యలు పరిష్కారము చేసుకోనవలసినదిగా కోరారు.

విద్యతోనే పేదరిక నిర్మూలన ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్

పదవ తరగతిలో నూరుశాతం ఉత్తీర్ణత సాధించాలి

మూడు మండలాల టెన్త్ విద్యార్థులకు ఒకరోజు శిక్షణా కార్యక్రమం

విశాలాంధ్ర-చల్లపల్లి : పేదరిక నిర్మూలనకు విద్య సాధనమని అవనిగడ్డ నియోజకవర్గ శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ అన్నారు. సోమవారం చల్లపల్లిలోని చంద్ర రాజేశ్వరరావు వికాసకేంద్రంలో చల్లపల్లి, ఘంటసాల, మోపిదేవి మండలాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి చదువుతూ పబ్లిక్ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న 800 మంది విద్యార్థినీ విద్యార్థులకు ఒకరోజు శిక్షణా కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఏర్పాటుచేశారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఈ విద్యా సంవత్సరంలో అవనిగడ్డ నియోజకవర్గంలో పదవ తరగతిలో నూరుశాతం ఉత్తీర?త సాధించాలని పిలుపునిచ్చారు. గత ఏడాది అత్యధికంగా 92 శాతం ఉత్తీరు?లయ్యారనీ, ప్రతి విద్యార్థి పాస్ కావాలన్న ధ్యేయంతో సబ్జెక్టు నిపుణులతో ప్రత్యేక శిక్షణ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జాతీయస్థాయిలో గుర్తింపు సాధించిన వ్యక్తులు గ్రామాల నుంచే వచ్చారనీ, విద్యార్థులు తమ గ్రామం నుంచి ఎదిగిన గొప్పవ్యక్తుల గురించి తెలుసుకుని వారి స్ఫూర్తితో ఎదగాలని సూచించారు. డీఈవో యువి.సుబ్బారావు మాట్లాడుతూ, ఈ విద్యాసంవత్సరంలో కృషా?జిల్లా టెన్త్ ఫలితాల్లో స్టేట్ టాప్-5లో నిలిపే లక్ష్యంతో కృషిచేస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని టెన్త్ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న ఎమ్మెల్యే బుద్ధప్రసాద్కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందరరేగా సబ్జెక్టు నిపుణులు షాజా బేగం, కె.వాహిని, ఝాన్సీ లక్ష్మీభాయ్, టి. శ్రీనివాసరావు, మల్లేశ్వరరావు, ఆర్. రత్నగిరి, యేసుపాదం, డాక్టర్ సుబ్రహ్మణ్యేశ్వరరావు విద్యార్థులకు తమ సబ్జెక్టుల వారీగా శిక్షణ ఇచ్చి సందేహాలు నివృత్తిచేశారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే వారిని అభినందించి సత్కరించారు. ఎమ్మెల్యేను ఎమ్యీవోలు ఘనంగా సన్మానించారు. నియోజకవర్గ ప్రత్యేక అధికారి పెనుమూడి సాయిబాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీపీ కోట విజయరాధిక, సర్పంచ్ పైడిపాముల కృష?కుమారి, ఉపసర్పంచ్ ముమ్మనేని నాని, ఎమ్యీవోలు కందుల సుజాత, పి.వెంకటేశ్వరరావు, జీఎన్వి.గోపాల్, ఎన్. శివశంకర్, మోమిన్, సనకా శ్రీకాంత్, ఆలా వెంకట రమణ, ఈవో పివి. మాధవేంద్రరావు, విద్యారంగ ప్రముకులు జీవి.తాతారావు, హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, పీఈటీలు, సీఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

పాత ఎఫ్.ఎం.బిల ప్రకారమే సర్వే నిర్వహించాలి

విశాలాంధ్ర-మోపిదేవి : మండల కేంద్రమైన మోపిదేవిలో సోమవారం నిర్వహించిన రెవెన్యూ క్లినిక్ కార్యక్రమంలో తహశీల్దార్ ముప్పిరిశెట్టి హరిహరనాథ్ కు సర్పంచ్ జ్యోత్స్న వినతి పత్రాన్ని అందజేశారు. సర్పంచ్ జ్యోత్స్న తెలిపిన వివరాల ప్రకారం, గతంలో తమ ఫిర్యాదు మేరకు మోపిదేవిలంక గ్రామ పంచాయతీలో సర్వే నిర్వహించినట్లు తెలిపారు. ఆ సర్వేలో నూతనంగా అప్డేట్ కాబడిన ఎల్ పి ఎ నెంబర్లను అనుసరించి జరుగుతుందన్నారు. పాత ఎఫ్ఎంబి లకు నూతన ఎల్ పి ఎం రిపోల్చినప్పుడు అధిక వ్యత్యాసం వస్తున్నట్లు తెలిపారు. దీని ప్రకారం ప్రభుత్వ భూమి తగ్గుతుందన్నారు. ఆశ్చర్యకరంగా ఎఫ్ఎంబి లతో కొత్త ఎల్ పి ఎ లను సరిపోల్చినప్పుడు దాదాపు 5 నుంచి 10 సెంట్లు వ్యత్యాసం వస్తుందని అర్జీలో పేర్కొన్నారు. తదుపరి మోపిదేవి లంక గ్రామంలో సర్వే నిర్వహించు నాటికి అర్జీలో తాము పేర్కొన్న అభ్యంతరాలను దృష్టిలో పెట్టుకుని ఎటువంటి వ్యత్యాసాలు లేకుండా సర్వే సజావుగా సాగే విధంగా చర్యలు తీసుకోవాలని తాసిల్దార్ హరిహరనాథ్ ను సర్పంచ్ మోర్ల జ్యోత్స్న కోరారు.

సాగునీటి ప్రాజెక్టులకు నిధులు కేటాయించాలి

విభజన హామీలు-కడప ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలి

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : రాయలసీమ, నెల్లూరు, ప్రకాశం కరువు పీడిత ప్రాంతాల అభివృద్ధిలో భాగంగా సాగు, త్రాగు నీటి ప్రాజెక్టులైన హంద్రీనీవా, గాలేరు నగరి, వెలిగొండ, సోమశిల హై లెవెల్ ఎత్తిపోతల పథకం, తెలుగుగంగా, శ్రీశైలం కుడి కాలువ కు, సంబంధించిన మిగిలిపోయిన పనులు పూర్తి చేయాలని, రానున్న 2 సం.ల కాలంలో సంవత్సరానికి 15,000 కోట్ల చొప్పున ఖర్చు చేసి రెండు సంవత్సరాల కాలంలో 30 వేల కోట్లు తో పూర్తి చేయాలని వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక రాష్ట్ర కమిటీ నాయకులు కూటమి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.సోమవారం గాంధీనగర్లఓని ప్రెస్‌క్లబ్లఓ నిర్వహించిన విలేకరుల సమావేశంలో వెనకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక రాష్ట్ర అధ్యక్షులు బి.నారాయణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాదాల శ్యాం ప్రసాద్ మాట్లాడుతూ గ్రేటర్ రాయలసీమ లోని ఈ ఏడు సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయడం ద్వారా 21,72,800 వందల ఎకరాలకు సాగునీరు, అందించడంతో పాటు సుమారు కోటి మంది ప్రజలకు త్రాగునీరు అందించేందుకు కృషి చేయాలని డిమాండ్ చేశారు.దూర దృష్టి కలిగిన వారని పదేపదే చెప్పుకుంటున్న చంద్రబాబు తన దూర దృష్టిని వెనుకబడిన ప్రాంతాల ప్రాజెక్టులను పూర్తి చేయడంలో విజ్ఞతను చూపించాలని కోరారు. ఫిబ్రవరి నెలలో ప్రవేశపెట్టే రాష్ట్ర బడ్జెట్లో నిధులు కేటాయించాలన్నారు. అదేవిధంగా ఉత్తరాంధ్ర సృజల స్రవంతి ,వంశధార రెండో దశ ,నాగావళి, ఉత్తరాంధ్ర నదుల అనుసంధానం పూర్తికి నిధులు కేటాయించాలన్నారు.అభివృద్ధి చెందిన ప్రాంతాలైన ఉభయగోదావరి,కృష్ణాజిల్లా, గుంటూరు జిల్లాలో ఉన్న మెట్ట ప్రాంతాల సాగునీటి అవసరాలు తీర్చే చింతలపూడి, పురుషోత్తపట్నం,తాడిపూడి ప్రాజెక్టుల పూర్తి చేయటానికి రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపులు చేయాలని అభివృద్ధి వేదిక కోరుతున్నది గ్రేటర్ రాయలసీమ, ఉత్తరాంధ్ర,కృష్ణ, గుంటూరు, ఉభయగోదావరి జిల్లాల మెట్ట ప్రాంతాలోని సాగునీటి ప్రాజెక్టు లను,పూర్తి చేయటానికి రాబోయే రాష్ట్ర బడ్జెట్లో 10% నిధులు కేటాయించి కరువు, వలసల నివారణకు చర్యలు చేపట్టాలన్నారు.రాబోవు మూడు సంవత్సరాల కాలం లో పూర్తికి డబల్ ఇంజన్ రాష్ట్ర సర్కారు కృషిచేసి తన నిజాయితీని నిరూపించుకోవాలన్నారు. ముఖ్యమంత్రి ప్రధానమంత్రిని కలిసి రాష్ట్ర అభివృద్ధికి అవసరమైన అమరావతి నిర్మాణానికి నిధుల కోసం కృషి చేస్తున్నారు. నిజంగా వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ఉపయోగపడే ప్రత్యేక ప్యాకేజీ, బుందేల్‌ఖండ్ తరహా ప్యాకేజీ కొరకు ప్రయత్నం చేయకపోవడాన్ని వేడుకబడిన ప్రాంతాల పారిశ్రామిక అవసరాలకు అభివృద్ధికి అత్యంత కీలకమైన రాష్ట్ర విభజన చట్టంలో ప్రధానమైనది.సుమారు లక్ష మందికి పైగా ఉపాధిని కల్పించే కడప ఉక్కు ఫ్యాక్టరీపై ప్రకటనలు తప్ప ఎలాంటి కృషి చేయకపోవడాన్ని తప్పుపట్టారు.త్వరలో ప్రవేశపెట్టబోయే కేంద్ర బడ్జెట్ లో అయినా అందుకు చర్యలు చేపట్టేందుకు రాష్ట్ర కూటమి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేసి నిధులు కేటాయింపునకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కెవి రమణ,అనంతపురం జిల్లా ఉమ్మడి అధ్యక్షులు గంట్ల నారాయణరెడ్డి, రాష్ట్ర నాయకులు జి ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి నూర్ మహమ్మద్ లు పాల్గొన్నారు.

రూ. 2,850 కోట్ల అమ్మకాలతో అతిపెద్ద సబ్బు బ్రాండ్‌గా సంతూర్

విశాలాంధ్ర-విజయవాడ: విప్రో కన్స్యూమర్ కేర్ అండ్ లైటింగ్ నుండి వస్తున్న సంతూర్, దేశంలో అతిపెద్ద సబ్బు బ్రాండ్‌గా ఎదిగింది, దాదాపు నాలుగు దశాబ్దాలుగా సాగుతున్న దీర్ఘకాలిక ప్రయాణంలో ఒక నిరాయక మైలురాయిని సాధించింది. ప్రత్యేకమైన చందనం పసుపు గుణాలతో రూపొందిన ఈ బ్రాండ్‌ను 1985లో బెంగళూరులో చిన్న స్థాయి టెస్ట్ లాంచా ప్రారంభించి, 1986లో దేశవ్యాప్తంగా విడుదల చేశారు. నేడు సంతూర్ రూ.2,850 కోట్ల విలువైన వ్యక్తిగత శుభ్రత ఉత్పత్తుల దిగ్గజంగా ఎదిగింది. గత 12 నెలల కంపెనీ ఇన్వాయిస్ చేసిన అమ్మకాల ఆధారంగా, ఇది ప్రస్తుతం భారతదేశంలో అతిపెద్ద సబ్బు బ్రాండ్ నిలిచింది. సంతూర్ సాధారణ భారత మహిళకు యువతను కాపాడే చర్మం అనే అనుభూతిని ప్రతినిధిగా ముందుకు తీసుకువచ్చింది. ఈ భావన ఐకానిక్ సంతూర్ మామ్ రూపంలో సజీవమైంది. కాలక్రమేణా మహిళల ఆశలు, వారు సమతుల్యంగా నిర్వర్తించే విభిన్న పాత్రలను ప్రతిబింబించేలా ఈ కథనం రూపాంతరం చెందుతూ నిరంతరం కొనసాగింది. దీంతో వినియోగదారులతో బలమైన అనుబంధం ఏర్పడింది. సంవత్సరాలుగా ఈ బ్రాండ్ ఉత్పత్తి పనితీరు మరియు ప్యాకేజింగ్ను నిరంతరం మెరుగుపరుస్తూ, తన ప్రత్యేక తేజోవంతమైన నారింజ రంగుతో సంతూర్‌కు స్పష్టమైన గుర్తింపును కల్పించింది.

ఎస్ఎస్ఐఐ మంత్రాతో 100 టెలీ-సర్జరీలు

విశాలాంధ్ర-విజయవాడ: స్వదేశీ రోబోటిక్ సర్జికల్ సిస్టమ్ ఎస్ఎస్ఐఐ మంత్రాను అభివృద్ధి చేసిన ఎస్ఎస్ ఇన్నోవేషన్స్ ఇంటర్నేషనల్, 100 రోబోటిక్ టెలీ-సర్జరీలను విజయవంతంగా పూర్తి చేసి చారిత్రాత్మక మైలురాయిని సాధించింది. ఈ సందర్భంగా నిర్వహించిన భారతదేశపు తొలి రోబోటిక్ టెలీ-సర్జరీ మారథాన్‌లో ఒకే రోజులో 20కు పైగా టెలీ-ఎనేబుల్డ్ శస్త్రచికిత్సలు విజయవంతంగా నిర్వహించబడ్డాయి. ఈ సాధన దూర ప్రాంతాలకు కూడా అధునాతన శస్త్రచికిత్స సేవలను అందించే స్వదేశీ మెడ్‌టెక్ సామర్థ్యాన్ని నిరూపించిందని ఎస్ఎస్ ఇన్నోవేషన్స్ ఇంటర్నేషనల్ స్థాపకుడు, చైర్మన్, సీఈఓ డా. సుధీర్ శ్రీవాస్తవ తెలిపారు. భౌగోళిక పరిమితులు లేకుండా సురక్షితమైన, ఖచ్చితమైన శస్త్రచికిత్సలను అందించడమే సంస్థ లక్ష్యమని ఆయన అన్నారు.

దంత సంరక్షణకు డాబర్ రెడ్

విశాలాంధ్ర-విజయవాడ: దంత సంరక్షణకు డాబర్ రెడ్ టూత్ ఫేస్ట్ ఉత్తమమైనదని డాక్టర్ సోనియా దత్తా తెలిపారు. ఈ శక్తివంతమైన మూలికలను కలిపి, ఇండియన్ డెంటల్ అసోసియేషన్ ఆమోద ముద్రను కలిగిన డాబర్ రెడ్ వంటి ఉత్పత్తులు, సంప్రదాయ జ్ఞానం మరియు ఆధునిక క్లినికల్ ధృవీకరణ మధ్య సమతుల్యాన్ని కోరుకునే వారి ప్రాధాన్య ఎంపికగా మారుతున్నాయని తెలిపారు. ప్రపంచం 2026లోకి అడుగుపెడుతున్న వేళ జిమ్ సభ్యత్వాలు, కఠిన ఆహార నియమాలు వంటి సంప్రదాయ నూతన సంవత్సరం తీర్మానాలకు తోడుగా ఒక ఆశ్చర్యకరమైన కొత్త ఆలోచన చేరుతోందని, నోటి ఆరోగ్య రీసెట్. తాజా పరిశోధనలు, సమగ్ర ఆరోగ్యంపై పెరుగుతున్న దృష్టి, ఆరోగ్యకరమైన నోరు ఆరోగ్యకరమైన శరీరానికి పునాది అని స్పష్టంగా చెబుతున్నాయని అన్నారు.

వివేకానంద డిగ్రీ కళాశాలలో మెగా రక్తదాన శిబిరం

విశాలాంధ్ర-చల్లపల్లి : చల్లపల్లి శ్రీవివేకానంద డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో, చల్లపల్లి రెడ్ క్రాస్ సబ్ బ్రాంచ్ నిర్వహణలో సోమవారం మెగా రక్తదాన శిబిరం జరిగింది. చల్లపల్లి తహసీల్దార్ డి.వనజాక్షి ముఖ్య అతిథిగా పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు. రక్తదానం చేసేం దుకు స్వఛ్ఛందంగా ముందుకువచ్చిన యువతను అభినందించారు. ఈ సందరరేగా తహసీల్దార్ మాట్లాడుతూ, రక్తదాన ఆవశ్యకతను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలనీ, రక్తదానం ప్రాణదానంతో సమానమని తెలిపారు. రక్తదాన శిబిర నిర్వహణకు సహకరించిన కరస్పాండెంట్ యార్లగడ్డ శివప్రసాద్ను రెడ్ క్రాస్ సంస్థ తరపున ఘనంగా సన్మానించారు. మొత్తం 31మంది విద్యార్థులు రక దానం చేశారు. పట్టాభి రెడ్క్రాస్ బ్లడ్బ్యాంకు వైద్యులు డాక్టర్ హనుమంతయ్య విద్యార్థులను పరీక్షిం చారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐఐ ఘంటసాల కృష?మోహన్, రెడ్ క్రాస్ సబ్ బ్రాంచ్ చైర్మన్ నడకుదురు లీలాబ్రహ్మేంద్ర, ప్రిన్సిపాల్ పెమ్మసాని రమేష్బాబు, ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రాం అధికారి పి.శం కర్, రెడ్ క్రాస్ ప్రతినిధులు టి.సాంబశివరావు, బళ్లా మధుసూధనరావు, ఆకురాతి హరిప్రసాద్, పెనుమూడి శ్రీనివాసరావు, ఆకుల సుధీర్కుమార్, హెచ్ఎఫ్సీ బ్యాంకు ప్రతినిధి ప్రవీణ్ తదితరులు పాల్గొని పర్యవేక్షించారు.